


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 88, పేజీలు - 08
మంగళవారం, సెప్టెంబర్ 2, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## మోదీకి 'దొంగతనాలు' అలవాటే

**- ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఫైర్**



పాట్నా (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ'కి పాల్పడి గెలవాలని మోదీ ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసి ప్రజలను అణచివేస్తారని హెచ్చరించారు. పాట్నాలో విపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్

2లో..

## ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు

**- సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని

2లో..

## భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ట్రంప్

**- అమెరికా-భారత్ వాణిజ్యం ఏకపక్ష విపత్తు అని విమర్శ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌తో తమ దేశ వాణిజ్య సంబంధాల నేపథ్యంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం "ఏకపక్ష విపత్తు"గా మారిందని ఆయన సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా కంపెనీలపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తుండడం,

2లో..

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం

**- మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు**



**పాట్నా(ప్రశ్న న్యూస్)** ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో

2లో..

# కాళేశ్వరం ఆయుధం బీజేపీకిచ్చిన రేవంత్

## - పక్కా వ్యూహమా..? స్ట్రాటజిక్ మిస్టేకా..?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం. రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు. అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి. ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది. అలాంటి రాజకీయం ప్రారంభం కాక ముందే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నారు.

**కాళేశ్వరం ను సీబీఐ టేకప్ చేస్తే బీఆర్ఎస్ బీజేపీ గుప్పిట్లోనే**

సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని, వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం. రాహుల్ సహా ఎంతో మంది అలాంటి విమర్శలు చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత

2లో..



## యుద్ధానికి త్వరలోనే స్వస్తి పలకండి

**- పుతిన్‌తో భారత ప్రధాని మోదీ**



టియాంజిన్ (ప్రశ్న న్యూస్) చైనా పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని కోరారు. షాంఘై సహకార సంస్థ సమ్మిట్ సందర్భంగా జరిగిన సమావేశంలో, ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ఉక్రెయిన్‌లో జరుగుతున్న ఘర్షణ గురించి నిరంతరం రష్యాతో చర్చిస్తున్నాము. శాంతి కోసం జరుగుతున్న అన్ని ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని భారత్ ఆశిస్తుంది. వీలైనంత త్వరగా ఈ ఘర్షణను ముగించడానికి ఒక మార్గాన్ని వెతకండి.

2లో..

## పులివెందులలో జగన్ ప్రజా దర్బార్

**- క్యాడర్‌కు కీలక మెసేజ్**



**అమరావతి** (ప్రశ్న న్యూస్) ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచి ఆ పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. దీనికి తోడు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా వైసీపీ నేతలపై దాడులకు దిగుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ రెంటింటినీ ఎదుర్కొంటూ మరో నాలుగేళ్లు పార్టీని నడిపించాల్సిన పరిస్థితి వైఎస్ జగన్ ది. అదే సమయంలో తాజాగా జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో వైసీపీ ఓడిపోవడం ఆ పార్టీకి మరో షాక్ గా మారింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పులివెందులలో పర్యటించారు. పులివెందులలో ప్రజాదర్బార్ నిర్వహించిన జగన్ వైఎస్సార్సీపీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో జగన్ కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో

2లో..

## కేసీఆర్‌పై కుట్ర చేస్తోంది హరీష్ రావు, సంతోష్ రావే

**- కవిత సంచలన ఆరోపణలు**
**- వారిద్దరు తనపై ఎన్నో కుట్రలు చేశారన్న కవిత**
**- రేవంత్‌తో వారికి లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ**
**- కేసీఆర్‌కు అంటిన మరక వెనుక హరీశ్ రావు లేరా? అని ప్రశ్న**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ చుట్టూ తిరుగుతున్న ఆరోపణల నేపథ్యంలో

2లో..

## దమ్ముంటే అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం

**- వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్**

- రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ పంపిణీ
- బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
- అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు.

2లో..

## భవనాల అనుమతుల విషయంలో వేధింపులు సరికాదు

**బిల్డర్‌లు, కొత్తగా ఇళ్లు కట్టే వారికి సీఎం రేవంత్ శుభవార్త**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భవనాల అనుమతుల విషయంలో వేధింపులు సరికాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌వోసీల జారీలో అలసత్వంపై మండిపడ్డారు. త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి అనుమతుల జారీ విషయంలో జాప్యంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌ఎండీఏ పరిధిలో బిల్డ్ నౌ కింద పనుల అనుమతుల విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం

2లో..

## కాళేశ్వరంపై మా పోరాటం ఫలించింది

**- బీఆర్ఎస్ బాధ్యత వహించాల్సిందేనన్న బండి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ పార్టీ బీజేపీ మొదటి నుంచి అనుసరిస్తున్న వైఖరే సరైందని మరోసారి స్పష్టమైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం అవినీతిపై తాము మొదటి నుంచి సీబీఐ విచారణ కోరుతున్నామని గుర్తుచేశారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేసిందని ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిజానికి తలవంచి, ఈ కేసును సీబీఐకి అప్పగించేందుకు అంగీకరించింది. ఇక ఏమాత్రం ఆలస్యం

2లో..

## కాళేశ్వరంపై కుట్ర.. నీళ్లన్నీ ఆంధ్రాకే

- కాళేశ్వరం దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఇది ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసే కుట్ర అని సంచలన ఆరోపణ
- గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించేందుకే ఈ ప్లాన్ అని విమర్శ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని, తెలంగాణ జీవనాడి అయిన ఈ ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు ఆందోళనలు చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీ నేతలతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ

2లో..

## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

**- తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కితాబు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో ఆయనకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రత్యేక సందేశం విడుదల చేశారు. చంద్రబాబు దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి అని,

2లో..

# మోదీకి 'దొంగతనాలు' అలవాటే

అధికార్ యాత్ర' ముగింపు సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మోదీకి 'చోరీ' చేయడం ఒక అలవాటుగా మారింది. ఓట్లు దొంగిలించడం, డబ్బు దొంగిలించడం, బ్యాంకులను దోచుకున్న వారికి అండగా నిలవడం వంటివి ఆయనకు అలవాటే" అని ఆరోపించారు. బీహార్ ఎన్నికలను ఎలాగైనా గెలవడానికి మోదీ ఓట్లను దొంగిలించే ప్రయత్నం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. త్వరలోనే ఎన్‌డీఏ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. త్వరలో ఏర్పడబోయే ప్రభుత్వం పేదలు, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలదే అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ యాత్రను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరిగినా, బీహార్ ప్రజలు వెనక్కి తగ్గలేదని ఖర్గే పేర్కొన్నారు.

# ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు

తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

# భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ట్రంప్

రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేయడం వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్ సీవో) సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో భారత ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ విమర్శలు చేశారు. దశాబ్దాలుగా ఈ 'ఒక వైపు వాణిజ్యం' కొనసాగుతోందని ట్రంప్ ఆరోపించారు.

"భారత్ మనకు భారీగా సరుకులు అమ్ముతుంది, కానీ మనం వారికి చాలా తక్కువగా విక్రయిస్తున్నాం. ఇది పూర్తిగా ఒకవైపు సంబంధం" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను భారత్ విధిస్తోందని, దీనివల్ల అమెరికా కంపెనీలు భారత మార్కెట్‌లో నిలదొక్కుకోలేకపోతున్నాయని ఆయన విమర్శించారు. అమెరికా నుంచి కాకుండా రష్యా నుంచి భారత్ తన చమురు, సైనిక అవసరాలను తీర్చుకోవడంపై కూడా ట్రంప్ మండిపడ్డారు. "ఇప్పుడు వారు సుంకాలను పూర్తిగా తొలగిస్తామని ఆఫర్ ఇచ్చారు, కానీ చాలా ఆలస్యమైపోయింది. ఇది చాలా ఏళ్ల క్రితమే జరగాల్సింది" అని ఆయన అన్నారు. ట్రంప్ చేసిన ఈ విమర్శలకు కొన్ని రోజుల ముందే, ఆయన ప్రభుత్వం భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాన్ని విధించింది. అమెరికాను వ్యతిరేకిస్తూ భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్నే ఇందుకు కారణంగా చూపింది.

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం

ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

# కాళేశ్వరం ఆయుధం బీజేపీకిచ్చిన రేవంత్

తీవ్ర కేసుగా పరిగణిస్తున్న కాళేశ్వరంను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కాళేశ్వరంలో తీవ్రమైన అవినీతి ఉందని లక్ష కోట్ల స్కాం అని చెబుతున్న కాంగ్రెస్ ఇందులో కీలకమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. కానీ అ అవకాశాన్ని వదులుకుంది. బీజేపీ గుప్పిట్లో పెట్టేందుకు సిద్ధమయింది.

### బీఆర్ఎస్ ను బీజేపీకి ఎరగా వేసే ప్లానా.?

రేవంత్ రెడ్డి రాజకీయాలను ఎవరూ తక్కువ అంచనా వేయలేరు. తెలంగాణలో ముఖాముఖి పోటీ ఉంటేనే కాంగ్రెస్ కు మేలు అని ఆయన భావిస్తున్నారు.

అందుకే బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టులో నేరుగా కేసీఆరే తప్పు చేశారని వచ్చింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేస్తే మొదటగా కేసీఆరే ఇబ్బంది పడతారు. తమ చేతికి మట్టి అంటకుండా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేశారన్న అభిప్రాయాన్ని కొంత మంది వ్యక్తం చేస్తున్నారు.

### ఒక్క నిర్ణయానికి రెండు ప్రయోజనాలు.?

రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రెండు రకాలుగా ప్రయోజనాలు కల్పించనుంది. కేసీఆర్ ను జైలుకు పంపాలన్నది ఆయన పొలిటికల్ టార్గెట్లలో ఒకటి. కానీ ఆయన నేరుగా చర్యలు తీసుకోలేరు. ఏ కేసులో అరెస్టు చేసిన అది రాజకీయ కక్ష సాధింపుగా ప్రజల్లోకి వెళ్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ప్లస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి మైనస్ అవుతుంది.అదే బీజేపీకి చాయిస్ ఇవ్వడం వల్ల చర్యలు తీసుకుంటే తనత టార్గెట్ రీచ్ అయినట్లుగా అవుతుంది. ఒక వేళ బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే, అది కూడా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ అయ్యే అవకాశం ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని తాము సీబీఐకి ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపించవచ్చు. అప్పుడు ఆ రెండు పార్టీలని ఒకే గాటన కట్టి తమ రాజకీయ ప్రయోజలను కాపాడుకోవచ్చు.రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహంతోనే ఈ విషయాన్ని సీబీఐకి సిఫారసు చేశారని అర్థమవుతుంది. సీబీఐ విచారణ ప్రారంభమైన తర్వాతే చాలా అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# యుద్ధానికి త్వరలోనే స్వస్తి పలకండి

సాధ్యమైనంత త్వరగా శాశ్వత శాంతిని నెలకొల్పాలి. ఇది మొత్తం మానవాళికి మంచిది" అని ప్రధాని మోదీ అన్నారు.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్, రష్యాలు ఎల్లప్పుడూ చేయి చేయి కలిపి నిలబడ్డాయని ప్రధాని మోదీ అన్నారు. "రెండు దేశాల ప్రజలకు మాత్రమే కాకుండా ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం మా మధ్య సన్నిహిత సహకారం చాలా ముఖ్యం" అని అన్నారు.

### మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉంది: మోదీతో పుతిన్

భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ తర్వాత తాను చాలా సంతోషంగా ఉన్నానని పుతిన్ అన్నారు. "ఎస్సీఓ గ్లోబల్ సౌత్, తూర్పు దేశాలను ఏకం చేయడానికి ఇది వేదికగా మారుతుంది. డిసెంబర్ 21, 2025న భారతదేశం-రష్యా సంబంధాలను 'ప్రత్యేక, విశిష్ట వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఎలివేట్ చేసిన 15వ వార్షికోత్సవం ఉందని చెప్పడానికి హ్యాపీగా ఉందన్నారు. నేటి మా సమావేశం భారత్, రష్యా మధ్య సంబంధాలకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. రష్యా, భారతదేశం ఎప్పటినుంచో పరస్పర సహకారం అందించుకుంటున్నాయని, భవిష్యత్తులోనూ ఇదే కొనసాగిస్తామని" రష్యా అధినేత పుతిన్ అన్నారు.

### ఒకే కారులో ప్రయాణించిన మోదీ, పుతిన్..

చైనాలోని టియాంజిన్‌లో సోమవారం జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సమ్మిట్ తర్వాత నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణించిన అరుదైన ఘటన జరిగింది. అమెరికా అదనపు టారిఫ్ విధించినా ఇరు దేశాలు వారి ద్వైపాక్షిక సమావేశానికి ప్రాధాన్యత ఇచ్చారు. రష్యా నుంచి ముడి చమురు కొంటున్న కారణంగా అమెరికా భారత్ మీద 25 శాతం అదనపు సుంకాలు విధించింది. ఒకవేళ రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేయడం నిలిపివేస్తే కనుక 25 శాతం అడిషనల్ టారిఫ్ తొలగించడంతో పాటు మరిన్ని నిర్ణయాలు తీసుకుంటామని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

# పులివెందులలో జగన్ ప్రజా దర్బార్

మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు విన్నారు. నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు.
టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పోలీసు వ్యవస్థనే కాకుండా అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని వైయస్ జగన్ మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేయాలిగానీ కీడు చేయకూడదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్‌సీపీ నేతులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టుడుమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశురు.

# కేసీఆర్‌పై కుట్ర చేస్తోంది హరీష్ రావు, సంతోష్ రావే

ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "నా తండ్రి కేసీఆర్‌కి తిండి, డబ్బు మీద ఎప్పుడూ ఆశ ఉండదు. తరతరాల సంపాదనను తెలంగాణ ప్రజలకు అంకితం చేశారు. అలాంటి మహానాయకుడిపై అవినీతి ముద్ర వేయడానికి సీబీఐ ఎంక్వైరీ పెట్టడం చూసి నా గుండె మండిపోతోంది" అని అన్నారు. "కాళేశ్వరం వ్యవహారంలో కేసీఆర్‌కి మరక పడేలా చేసిన వారిలో మాజీ మంత్రి హరీష్‌రావు, సంతోష్ రావు కీలక పాత్ర పోషించారు. అందుకే హరీశ్ రావును రెండో సారి ఇరిగేషన్ మంత్రిగా తొలగించినట్లు తెలిపారు. వీరిద్దరు కలిసి నా మీద కూడ కుట్ర పన్నారు, వీరి వెనక సీఎం రేవంత్ రెడ్డి నిలబడి ఉన్నారు, పార్టీ అంతర్గతంగా కొందరు కావాలనే కుట్రలు పన్నారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజాం కంటే కేసీఆర్ ఆస్తిపరుడు కావాలని అనుకున్నారని అంటున్నారు, నిజంగానే నిజాం స్ఫూర్తిగానే సాగుతామన్నారు.నేను ఇలా మాట్లాడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి నష్టం జరగొచ్చు. అయినా సరే, నా తండ్రి గౌరవం కాపాడటానికి తప్పకుండా నిజం చెబుతాను. బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ పరిణామాలే నిర్ణయిస్తాయి. ఒకవేళ కేసీఆర్‌పై విచారణ కొనసాగితే పార్టీ నిలబడగలదా అన్న ప్రశ్నను ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. ఇన్ని రోజులుగా పార్టీ భవిష్యత్తు దృష్ట్యా ఓర్పు ప్రదర్శించానని హరీష్ రావు, సంతోష్ రావుల పేర్లు బయటకు తీయకుండా ఆగానని తెలిపారు. అయితే ఇప్పుడు మౌనం వహిస్తే ప్రజలు కేసీఆర్‌నే తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని అందుకే నిజాన్ని బహిర్గతం చేయాల్సి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే హరీష్ రావు, సంతోష్ రావులపై తక్షణమే విచారణ జరపాలన్నారు. కేసీఆర్ చేసిన పనుల్లో ఎలాంటి తప్పులు లేవని, ఏ విచారణ జరిగినా ఆయన నిష్కళంకుడిగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ప్రతిపక్షాల విమర్శలు సహజమని, కానీ వ్యక్తిగతంగా దూషించడం అనేది ప్రజాస్వామ్యానికి హానికరమని కవిత వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులు ప్రజల సమస్యలపై చర్చించాలని, వ్యక్తిగత స్థాయిలో పరస్పర దాడులు చేయడం కంటే అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజలు కూడా ఇప్పుడు నిజాయితీగా పనిచేసే నాయకులను గుర్తించగలరని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు తాను చేసిన ఈ వ్యాఖ్యలకు చిల్లర కామెంట్స్ చేస్తే ఊరుకోను అని సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తే తోలు తీస్తా అని వార్నింగ్ ఇచ్చారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం

ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

### పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

### సంపద సృష్టితోనే సంక్షేమం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

### రాయలసీమకు రత్నాల హారం

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.

## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు

# సీఎం చంద్రబాబు

తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కొనియాడారు. "భవిష్యత్తును ఊహించి ప్రణాళికబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు చంద్రబాబు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 ఏళు పూర్తయిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు అభివృద్ధిని పరుగులు పెట్టించాయి. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలో కొండలు, గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది.

90వ దశకంలో ఆయన ఐటీ రంగానికి పెద్దపీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదల కోసం వెలుగు ప్రాజెక్టు ప్రారంభం, మీసేవా కేంద్రాల ఏర్పాటు వంటి నూతన ఆవిష్కరణలు చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు, వీటితోపాటు పారిశ్రామికవృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలనా పగ్గాలు చేపట్టారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢచిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకెళు తున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలను తెలియజేస్తుంది. పాలనా వ్యవహారాల్లో టెక్నాలజీ వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి నిర్దేశకత్వంలో మా మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తోంది" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు

## భవనాల అనుమతుల విషయంలో

# వేధింపులు సరికాదు

సాయంత్రం సమీక్షించారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, ఇతర అనుమతుల విషయంలో ఉద్దేశపూర్వకంగా కొందరు అధికారులు అలసత్వం చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అనుమతుల జాప్యంలో ఆలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్‌ఎండీఏ కార్యదర్శి ఇలంబర్తిని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని వాటిని ఎంతమాత్రం సహించేది లేదని సీఎం హెచ్చరించారు. హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువులు, నాలాల, ఇతర నీటి వనరులకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని సీఎం ఆదేశించారు. సమగ్రమైన వివరాలున్నప్పుడు మాత్రమే ఎటువంటి వివాదాలకు తావుండదని సీఎం అన్నారు. ఈ విషయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం హెచ్‌ఎండీఏ సెక్రటరీని ఆదేశించారు. సమీక్షలో హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కుట్ర.. నీళ్లన్నీ ఆంధ్రాకే

కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించడం అంటే, దానిని పూర్తిగా మూసివేయడమేనని అన్నారు. "ఇది కేవలం కేసీఆర్‌పై జరుగుతున్న దాడి కాదు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసి, కాళేశ్వరాన్ని ఎండబెట్టి, మన నీటిని పక్క రాష్ట్రాలకు తరలించే పెద్ద కుట్ర" అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఈ కపట నాటకం ఆడుతున్నాయని, ఈ రెండు పార్టీల కుట్రలను సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. నిన్నటి వరకు సీబీఐని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి, ఒక్కరోజులోనే మాట మార్చడం వెనుక ఉన్న శక్తులు ఏంటో ప్రజలకు తెలియాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొడుతోందని ధ్వజమెత్తారు. తమకు కేసులు, విచారణలు కొత్త కాదని, ఏ ఏజెన్సీతో విచారణ జరిపించినా భయపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని, ఈ కుట్రలను ప్రజల ముందు ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు.

# కాళేశ్వరంపై మా పోరాటం ఫలించింది

చేయకుండా వెంటనే సీబీఐకి లేఖ పంపాలి" అని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ, గతంలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టోల్ టెండర్ల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని, కానీ నేటికీ అది కార్యరూపం దాల్చలేదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కూడా ఒక డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో ఇంత జరిగాక, బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు.

# మా డాడీని బతికించండి

**- మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించండి**

**- కన్నీళ్లతో వేడుకుంటున్నా ఇద్దరు ఆడబిడ్డలు**

**- మానవత్వం ఉన్నవాళ్లు ఆర్థిక సాయం అందించండి అంటూ వేడుకుంటున్నారు**



**గోదావరిఖని :** మా డాడీని బతికించండి మానవత్వం ఉన్నవాళ్లు ఆర్థికంగా సహాయం అందించి మా డాడీని బతికించి మా కుటుంబానికి భరోసా కల్పించాలని పుట్టెడు దుఃఖంతో మామిడి సంపత్ ఇద్దరు బిడ్డలు చేతులు మొక్కుతు వేడుకుంటున్నారు. గోదావరిఖని హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన మామిడి సంపత్ కూలి పని చేసుకునేవాడు కొన్ని రోజుల క్రితం ఎవరో చేసిన తప్పుకు బలి అవుతున్నాడు. గుర్తుతెలవని వాహనము ఎదురుగా వచ్చి మామిడి సంపత్ కి యాక్సిడెంట్ చేశారు. యాక్సిడెంట్ కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టుకోవడంతో అత్యవసర నిమిత్తం చికిత్స అందించడం జరిగినది. చికిత్స కోసం ఇప్పటికే 10 లక్షలు భార్యా పిల్లలు అప్పుచేసి తమ తండ్రిని కాపాడుకున్నారు. అయినప్పటికీ రోజువారి మందుల కొరకు నెలకు పదివేల రూపాయలు ఖర్చవుతున్నాయని మ తండ్రి ప్రాణాలు కాపాడాలంటూ ఆడపిల్లలు ఆర్థిక సహాయం కోసం వేడుకుంటున్నారు. మానవత్వం చాటుకునేవారు మంచి మనసున్న వారు మా తండ్రికి ఆర్థిక సహాయం చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా వేడుకుంటున్నారు. అమ్మ ఆరోగ్య పరిస్థితి అంతంత. మామిడి సంపత్ భార్య సావిత్రి ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రమే సావిత్రి కి హైదరాబాద్ నిమ్స్ లో బ్రెయిన్ ఆపరేషన్ కావడంతో కుటుంబం ఇబ్బంది పడుతున్న తరుణంలో తమ తండ్రికి ( మామిడి సంపత్ )కి ఇలా కావడం బాధాకరంగా ఉందని కూతుర్లు మనోవేదన గురి అవుతున్నారు. ానవత్వం చాటుకున్న నీడ. గోదావరిఖని నీడ స్వచ్ఛంద సంస్థ గ్రూప్ సభ్యులు ప్రతినెల 100 రూపాలు జమ చేసిన వాటితో విషయం తెలిసిన వెంటనే నీడ సభ్యులు పల్లెర్ల రమేష్, రఘు బాధితుని ఇంటికి వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు విద్యావంతులు మా డాడీ ని రక్షించండి అంటూ సహాయం చేయాలనుకున్నవారు 8374895243 నంబర్కు పంపించాలంటూ
ఆడబిడ్డలు వేడుకుంటున్నారు.

## మాదాపూర్‌లోని ఫిజిక్స్ వాలా కాలేజీలో

# విద్యార్థుల ఆందోళన



**హైదరాబాద్** మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. గత నెల రోజులుగా ఫుడ్ పాయిజాన్ అయిన పట్టించుకోవడం లేదని విద్యార్థుల ఆవేదన. ఇప్పటికే పలువురికి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. ఈ విషయాల్నీ కాలేజీ యాజమాన్యం గొప్యంగా ఉంచుతోంది. మాదాపూర్ లోని హాస్టల్ క్యాంపస్ లో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆందోళనకు దిగింది. ఆగష్టు 13న సెకండ్ ఇయర్ విద్యార్థి వీరేందర్ వాంతులు, వీరేచనలతో ట్రీట్మెంట్ పొందెతూ మృతి చెందాడు. విరేందర్ మహారాష్ట్ర కు చెందిన విద్యార్థి. మరో విద్యార్థి సూర్య సైతం సూసైడ్ చేసుకొని మృతి చెందాడు. ఫుడ్ లో జంతువుల దంతాలువచ్చిన పట్టించివడం లేదని విద్యార్థుల ఆవేదన.ఫిజిక్స్ వాలా కాలేజీ పై వెంటనే చర్యలు తీసుకోవాలి విద్యార్థుల, విద్యార్థి సంఘాల డిమాండ్. ఒక రోజు వండిన ఆహారం మరో రోజు కూడా వడ్డిస్తున్నారని ఆరోపించారు.

## బాధితులకు అండగా బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ



బోథ్, : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సర్వం కోల్పోయిన గుడిహత్నూర్ మండలంలోని సీతాగొంది గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. వారికి గృహోపకరణాలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో బాలవికాస్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్, సర్పంచ్, మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు. సహాయం అందుకున్న గ్రామ ప్రజలు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ఆదిలాబాద్, : సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన కలెక్టర్ రాజర్షిషా, వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ సలోని కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు

ఖానాపూర్, : ఖానాపూర్ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని నెరవేర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఎమ్మెల్యే బొజ్జు ఫ్లెక్సీలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.దయానంద్, షబ్బీర్ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరణ

ముథోల్,: జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తాసిల్దార్ మనోహర్ రెడ్డి ప్రజల నుండి రెండు అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పాఠశాల ఆవరణ జలమయం

నిర్మల్, : నిర్మల్ లోని అస్రా కాలనీ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణ రాత్రి కురిసిన భారీ వర్షాలతో జలమయమైంది. దీనితో తరగతి గదుల్లోకి నీరు చేరడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాల ప్రహరీ గోడ నేలమట్టం కావడం, తరగతి గదుల్లోకి నీరు చేరడంతో తరగతుల నిర్వహణ కష్టతరంగా మారింది. ఆవరణలో మరమ్మతులు చేసి, ప్రహరీ గోడను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## సీపీఎస్ రద్దు చేయాలి




మానకొండూరు, : రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గంలో సోమవారం తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి, 2004 సెప్టెంబర్ నుండి నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే 653, 654, 655 ఉత్తర్వులను రద్దు చేయాలని, త్రిపుర, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలోనూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

## మూడు నెలలు గడవకముందే కూలిన మురికి కాలువ

కోరుట్ల, : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో నాలుగు లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన మురికి కాలువ మూడు నెలలు గడవకముందే కూలిపోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లోపంతో నిర్మించడంతో మూడు నెలలు గడవక ముందే పగుళ్లు ఏర్పడ్డాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ధర్నా

జగిత్యాల, : సెప్టెంబర్ 1, 2004న ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసి సభ్యులు సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. 21 సంవత్సరాలుగా సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహక దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ అబద్ధాల పాలన ఆపాలి

కరీంనగర్, : కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పాలన ఆపి, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని, కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కరీంనగర్ లోయర్ మానేరు నది నుండి కాళేశ్వరం జలాలను సేకరించి, అమరవీరుల స్తూపం వద్ద జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు జై కేసీఆర్, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

# ఘనంగా గణపతి నవరాత్రులు

## 36 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న శాంతి యూత్ అసోసియేషన్









**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టణ పరిధి లోని స్వామి వారి పాదాల చెంత గాంధీ నగర్ నందు శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 36 సంవత్సరాల నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు, గాంధీ జయంతి , స్వతంత్ర దినోత్సవ వేడుకలు, ఘనతంత్ర దినోత్సవ వేడుకలు, బతుకమ్మ సంబరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు శాంతీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. గతంలో ఓరుగంటి ఇస్తారి, వాసం శ్రీను, బలరాం వై మల్లేష్ లు పలు సర్వస్మృతిక కార్యక్రమాలు చేసి చూపరులను అలరించే వారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని అందులో భాగంగా అన్న ప్రసాదన్న కార్యక్రమాలు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందాన్నిస్తుందని గాంధీనగర్ వాసులు పేర్కొన్నారు.

## పోరండ్లలో ఘనంగా కుంకుమ పూజ

చొప్పదండి,: తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల గ్రామంలో సోమవారం ఉదయం గణపతి నవరాత్రుల ఆరవ రోజు సందర్భంగా మండపం వద్ద అర్చకులు కలకుంట్ల శేషాచారి ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు గ్రామ ప్రజలను చల్లగా చూడాలని, ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడాలని కోరారు. రాజశేఖరరెడ్డి బృందం ఏర్పాట్లు ఘనంగా చేశారని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం జరిగింది.

## కొత్తపల్లిలో బాలానగర్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

హుజూరాబాద్, : కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని బాలానగర్ గణేష్ కమిటీ, శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రోత్సవాల 30వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మంటపం ఆవరణలో ఆటల పోటీలను ఘనంగా నిర్వహించింది. ఈ పోటీలలో పిల్లల కోసం తంబోలా, పజిల్ నెంబర్ గేమ్స్, మ్యూజికల్ చైర్, బెలూన్ బ్యాలెన్స్, స్పూన్ మార్బుల్ వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సిరిపురం శ్రీకాంత్ తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

పాలేరు,: నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు సోమవారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. వీరికి పార్టీలో సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని నాయకులు పేర్కొన్నారు.

## కొత్తబంధం వాగు ఉద్ధృతి.. నిలిచిన రాకపోకలు

మధిర, : చింతకాని మండలం లచ్చగూడెం-నేరడ మధ్య ఉన్న కొత్త బంధం వాగు ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వాగు పొంగిపొర్లడంతో రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు అప్రమత్తమై రాకపోకలను నిలిపివేసి, బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

## భూకబ్జాదారుల నుంచి స్థలాన్ని కాపాడాలి

ఖమ్మం,: ఖమ్మం నగరంలో సమాధుల స్థల సాధన మహార్యాలీ పేరిట జిల్లా సీఎస్ఐ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు.

కొత్తగూడెం -అల్లిపురం పరిధిలో 2018లో ఐదెకరాల భూమిని రూ. 54 లక్షలతో సమాధుల తోటగా కొనుగోలు చేశామని, ప్రస్తుతం ఆ స్థలానికి డిమాండ్ పెరగడంతో కొందరు కబ్జాదారులు అక్రమ రిజిస్ట్రేషన్లతో ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు. తమ స్థలానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

## ఈనెల 3నుంచి కూసుమంచిలో యూరియా పంపిణీ

పాలేరు, : కూసుమంచి మండల వ్యవసాయ అధికారి వాణి తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభం కానుంది.

జక్కేపల్లి, చేగోమ్మ, కల్లూరుగూడెం సొసైటీలలో, కొత్తగా ఏర్పాటు చేసిన సబ్-సెంటర్లలో యూరియా అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. రైతులు తమ వెంట పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని, వేలిముద్ర ద్వారా ఈ-పాస్ మిషన్లో యూరియా పొందవచ్చని సూచించారు.

## దంసాలాపురంలో వరద.. రాకపోకలకు అంతరాయం

సత్తుపల్లి, : ఖమ్మం నగరంలోని దంసాలాపురం రహదారిపై వాగు పొంగి ప్రవహిస్తుండటంతో, దంసాలాపురం-బోనకల్ మధ్య వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు అర్బన్ ఇన్స్పెక్టర్ బానుప్రకాష్ తెలిపారు.

పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎవరూ వాగు దాటకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రయాణికులు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఆయన సూచించారు.

## జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

మహబూబాబాద్, : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సోమవారం, జాతీయ రహదారిపై అన్నదాతలు భారీ స్థాయిలో రాస్తారోకో చేపట్టారు.

గత 15 రోజులుగా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు సమర్పించినా యూరియా అందలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద తగినంత స్టాక్ ఉందని చెబుతూ తమకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని రైతులు స్పష్టం చేశారు. ఈ ఆందోళనతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

నర్సంపేట, : వరంగల్ జిల్లా నర్సంపేటలో సోమవారం యూరియా బస్తాల కోసం రైతులు రోడ్డెక్కారు. పట్టణంలోని ఓంకార్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో యూరియా అందుబాటులో లేదని, వ్యవసాయ పనులు ఆలస్యమవుతున్నాయని మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆరోపిస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ ఆందోళనతో పట్టణంలో వాహనాల రాకపోకలు భారీగా స్తంభించిపోయాయి. అధికారులు వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందించాలని రైతులు డిమాండ్ చేశారు.

## నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ధర్నా

భూపాలపల్లి, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం, సెప్టెంబర్ 1న, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎన్జీఓల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులందరూ ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

మహబూబాబాద్, : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సోమవారం, జాతీయ రహదారిపై అన్నదాతలు భారీ స్థాయిలో రాస్తారోకో చేపట్టారు.

గత 15 రోజులుగా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు సమర్పించినా యూరియా అందలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద తగినంత స్టాక్ ఉందని చెబుతూ తమకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని రైతులు స్పష్టం చేశారు. ఈ ఆందోళనతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

నర్సంపేట, : వరంగల్ జిల్లా నర్సంపేటలో సోమవారం యూరియా బస్తాల కోసం రైతులు రోడ్డెక్కారు. పట్టణంలోని ఓంకార్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో యూరియా అందుబాటులో లేదని, వ్యవసాయ పనులు ఆలస్యమవుతున్నాయని మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆరోపిస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ ఆందోళనతో పట్టణంలో వాహనాల రాకపోకలు భారీగా స్తంభించిపోయాయి. అధికారులు వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందించాలని రైతులు డిమాండ్ చేశారు.

## నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ధర్నా

భూపాలపల్లి, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం, సెప్టెంబర్ 1న, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎన్జీఓల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులందరూ ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## అంతస్తు నుంచి జారి కిందపడ్డ వ్యక్తి

మెదక్, : మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చి వద్ద సోమవారం ఒక ప్రమాదం జరిగింది. నిజాంపేటకు చెందిన మేస్త్రీ మాసుల రాజు నాలుగో అంతస్తు నుంచి జారి కింద పడిపోవడంతో ఆయన రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే స్పందించి, ఆయన్ను ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతోంది.

## చెప్పులు, ఇటుకలు పెట్టి క్యూ లైన్‌లో రైతులు

నర్సాపూర్, : చిన్నశంకరంపేట మండలంలోని ఆగ్రోస్ కేంద్రంలో యూరియా లభిస్తుందన్న సమాచారంతో రైతులు సోమవారం తెల్లవారుజాము నుంచే చెప్పులు, ఇటుకలు పెట్టి క్యూలైన్లలో నిలబడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎరువుల కోసం బారులు తీరాల్సి వస్తోందని, సమయానికి యూరియా అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందులు తీరేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## శ్రీకాళహస్తిలో అన్ని కౌంటర్లు ఒకే దగ్గర



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన ఎమ్మెల్యే అందులో భాగంగా దేవస్థానం నందు ఉన్న అన్ని కౌంటర్లను ఒకే దగ్గర ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన షెడ్డును అందులో జరుగుతున్న కౌంటర్ల ఏర్పాటు ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

## పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలి

- జిల్లా తెలంగాణ రెవెన్యూ అధికారుల సంఘం

-రాష్ట్ర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లచ్చిరెడ్డి

-జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్,

ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లచ్చిరెడ్డి, జె ఏ సి పిలుపు మేరకు హైదరాబాద్ సుందర్య విజాన కేంద్రములో ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ అధికారుల సంఘం తరలివెళ్లినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారని తెలిపారు.ఉద్యోగ సంఘాల జె ఏ సి పిలుపు మేరకు ఆత్మగౌరవ సభలో జగిత్యాల జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల అధికారుల సంఘం అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోషియేట్ అధ్యక్షులు దుస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, సభ్యులు రాజారాం, పెన్షర్ కట్ట గంగాధర్ తదితరులు ఫాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో
## సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు

ఎస్పీ అశోక్ కుమార్

-మెట్ పల్లిలో 70 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పి అశోక్ కుమార్

-ప్రజలు తమ భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈరోజు మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను ఎస్పి ప్రారంభించారు.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి, ప్రతి వాణిజ్య కేంద్రం, ప్రతి ముఖ్య కూడలి సీసీ కెమెరాల కనిపిస్తే, నేరాలు అరికట్టే అవకాశం పోలీసులకు లభిస్తుందని అన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాల గుర్తింపు, నిందితుల అరెస్టు, ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ యొక్క సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖ వారికి సహకరించి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన స్థానికులను జిల్లా ఎస్పీ అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది స్ఫూర్తితో మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినప్పుడు వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, మెట్ పల్లి, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు అనిల్, సురేష్ బాబు, ఎస్. ఐ లు కిరణ్ కుమార్, అనిల్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## గణనాధునికి ఎమ్మెల్యే ప్రత్యేక
## పూజలు అన్నదాన కార్యక్రమం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణం లోని భేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో 6 వ రోజు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా భేరి వారి మండపం వద్ద వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. లోక కళ్యాణం కోసం, ప్రజల సంక్షేమం కోసం ఇక్కడ హెూమాలు పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

## అక్రమంగా అమ్ముతున్న గుట్కాలపై చర్యలు తీసుకోండి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) నిషేధంలో ఉన్న గుట్కాలపై చర్యలు తీసుకోవాలి అంటూ మేడ్చల్ కు చెందిన రమేష్ గుప్తా ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా నిషేధంలో ఉన్న గుట్కా, తంబాకు, కైనీ,లు అక్రమంగా అమ్ముతున్న హెూల్ సేల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రమేష్ గుప్తా జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని గుట్కా, తంబాకు, కైని లను అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా జిల్లాలో నిబంధనలు పాటించని కల్లు దుకాణాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లావ్యాప్తంగా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా కల్లు అమ్ముతున్నారని ఫిర్యాదు చేశారు. శుభ్రం లేని కల్లు సీసాలలో కల్లు అమ్ముతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దుమ్ము ధూళితో వాహనాల ద్వారా కల్లు కాంపౌండ్లకు తరలిస్తున్నారని, కల్లు కాంపౌండ్ లో కల్లు కొనుగోలు చేసే వారికి బిల్లు తప్పకుండా ఇవ్వాలని కోరారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కల్తీ కల్లు అమ్ముతున్న వ్యాపారస్తులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లు దుకాణంలో అక్రమంగా మద్య అమ్ముతున్న కల్లు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లు వ్యాపారస్తుల లైసెన్సులను రద్దు చేయాలని రమేష్ గుప్త డిమాండ్ చేశారు.

## కార్మికులకు దుప్పట్ల వితరణ



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాకేత్ ప్రణామం లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి సొసైటీ నాయకులు సోలాపూర్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఉపాధ్యక్షురాలు రత్నం మాట్లాడుతూ గత గురుపూర్ణిమ నాడు ప్రణామం నివాసి నర్మద భగవాన్ సాయిబాబా పేరుతో భిక్ష స్వీకరించగా తొమ్మిది వేల ఒక వంద రూపాయలు వచ్చాయని , ఆ డబ్బుతో 41 సోలాపూర్ దుప్పట్లు కొనుగోలు చేశామని చెప్పారు. వాటిలో 13 సెక్యూరిటీ గార్డులకు, 24 పారిశుధ్య కార్మికులకు, మిగతావి ఇతర సిబ్బందికి పంపిణీ చేశామని తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నిరంజనరావు, సజ్జా బాబు , పూర్ణచంద్రశాస్త్రి, మహెూత్సవ సంఘం అధ్యక్షుడు కె.బి.ఎస్. ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో పుట్టినరోజు వేడుకలు..మక్కల



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఆయన సన్నిహితులు "శ్రీశైలం మల్లన్న" సన్నిధిలో జరుపుకున్నారు.దశాబ్దిన్నరకాలంగా బిఆర్ఎస్ పార్టీలోకొనసాగుతున్న నరేందర్ గౌడ్.అందరి మన్ననలు పొందుతూ అంచెలంచెలుగా మంచి వ్యక్తిగా ఎదుగుతు వచ్చారు.ఈ నేపథ్యంలో గతంలో బిఆర్ఎస్ మాజీ మంత్రి కేటిఆర్ స్వయంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆయన పేరు ప్రకటించారు.ఆయన హయాంలో "మన కూరగాయలు" పేరుతో బోయిన్ పల్లి మార్కెట్ కేంద్రంఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిందే!అదిగాక కూకట్పల్లి ముసపేటలో నరేందర్ గౌడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు పదుల మందికి నూతనంగా లైసెన్స్ లు జారీ చేశారు.ప్రస్తుతం వారు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.ఆయన జీవిత ప్రయాణంలో అవినీతికి తావు లేకుండా ముందుకు సాగుతున్నారు.మరో విషయం ఏమిటంటే ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజలు నరేందర్ గౌడ్ ని చాలా గౌరవిస్తారు.అలాగే పార్టీలకు అతీతంగా నాయకులు కూడా ఆయనతో సన్నిహితంగా వ్యవహరిస్తారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నేత మక్కల నర్సింగ్ రావు, వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం జిల్లా కేంద్రం కోసం
## ఒక్కటై పోరాడదాం

– అఖిల పక్ష జేఎసి

**నరసాపురం** రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాల పునః పరిశీలన పక్రియలో భాగంగా నరసాపురం జిల్లా కేంద్రంగా మార్పు కోసం అందరూ కలిసి కట్టుగా పోరాటం చేద్దామని అఖిల పక్ష జేఎసి నాయకులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అధ్వర్యం లో సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు అధ్యక్షతన అఖిల పక్ష జేఎసి సమావేశం నిర్వహిం చారు.మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ విభజన చట్టం హామీల మేరకు సబ్ డివిజన్ కేంద్రాలను జిల్లా కేంద్రాలు గా మార్పు చేస్తామన్నారు. రాష్ట్రం లో సబ్ డివిజన్ కేంద్రాలను, జిల్లా కేంద్రాలుగా మార్చారు. నరసాపు రం కు రావలసిన జిల్లా కేంద్రం భీమవరం కి తరలించి వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలను ద్రోహం చేశారు. దీంతో నరసాపురం నియోజకవర్గం అప్పటి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కేబినెట్ హోదా కోసం జిల్లా కేంద్రం ను అమ్మేసుకున్నారని అన్నారు. భీమవరం ఎమ్మెల్యే నాకు మంత్రి పదవి వద్దు జిల్లా కేంద్రం కావాలని అడిగారని అప్పటి ముఖ్యమంత్రి జగన్ స్వయంగా తెలిపిన విషయం అందరికీ తెలుసని మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు అన్నారు. భీమవరం లో ఉన్న కలెక్టరేట్ ను ఉండి కి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. భౌగోళిక అర్హతలు లేవని కుంతి సాకులు చెప్పి జిల్లా కేంద్రం తరలించారు. నరసాపురం పట్టణం బ్రిటిష్ కాలం నుంచి సబ్ డివిజన్ కేంద్రంగా ఉందని అన్నారు.

## మిడ్ మానేరు బాధితులకు
## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వరం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి - ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

- మిడ్ మానేరు నిర్వాసితుల పక్షాన ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

- రుద్రవరం సింగిల్విండో చైర్మన్ : రేగులపాటి కృష్ణదేవరావు



వేములవాడ (ప్రశ్న న్యూస్) శ్రీ రాజేశ్వర మద్య మానేరు జలాశయం నిర్మాణం సమయంలో తమ సొంత భూములు,ఇళ్లను కోల్పోయిన అనేక కుటుంబాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాయి. ఆస్తుల పంపిణీలో అన్యాయం జరిగి,తండ్రికి పట్టా ఇస్తే కొడుకును విస్మరించడం, కొడుకుకు పట్టా ఇస్తే తండ్రిని పక్కనపెట్టడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. పట్టాలు వచ్చిన వారు కూడా ఆర్థిక సమస్యల కారణంగా కేవలం చిన్న పాక వేసుకొని జీవించాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అచంచల కృషితో ఈ బాధిత కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం లభించింది. ఇందిరమ్మ గృహాలు కేటాయించడం ద్వారా వారి సొంతింటి కల నేడు నిజమైంది.ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు మాట్లాడుతూ, "మద్య మానేరు బాధితుల సమస్యలను పరిష్కరించడానికి విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఇందిరమ్మ గృహాల ద్వారా ఈ కుటుంబాలకు నూతన జీవితం అందింది" అని పేర్కొని,హర్షం వ్యక్తం చేసి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సూపర్ సిక్స్ అమలు చేయలేమని
## ఎంతోమంది అవహేళన చేశారు

చెప్పిన మాట చెప్పినట్టుగా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం

అనుభవంతో రాష్ట్రాన్ని ఎలా నడపగలమో చంద్రబాబు చేసి చూపించారు

జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తం చేసి వెనక్కు నెట్టింది

కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం, నమ్మకంతో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి

- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు.



నెల్లూరు (ప్రశ్న న్యూస్) నెల్లూరు నగర నియోజకవర్గంలోని 42, 43వ డివిజన్లోనీ దాడి వారి వీధి, మన్సూర్ నగర్, కుద్దూస్ నగర్లలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ఏ ఇంటికెళ్లినా, ఎవరిని అడిగినా, ఒకటో తేదీ తెలుపు తట్టి మరీ పెన్షన్ ఇస్తున్నారని చెబుతున్నారన్నారు. వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, బెడ్ రీడెన్ ఉన్నవారికి 15 వేలు ఇస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తంగా చేసేసి వెనుక్కునిట్టేసిందని అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయమని ఎంతోమంది అవహేళన చేశారని, చెప్పిన మాట చెప్పినట్టుగా సూపర్ సిక్స్ ని అమలు చేస్తున్నామని అన్నారు. అనుభవంతో రాష్ట్రాన్ని ఎలా నడపగలమో చంద్రబాబు చేసి చూపిస్తున్నారని వ్యారంభం మాత్రమేనని ఇంకా చాలా చేయబోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించే నమ్మకం కలిగిస్తుందని అందుకే లక్షల కోట్ల పెట్టుబడులు ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నాయని అన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తే జగన్మోహన్ రెడ్డి వాటిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలని ప్రశ్నించడం లేదు కాబట్టే పేదవారి కోసం కట్టిన ఇళ్లను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని అన్నారు. పెద్దల కోసం అద్భుతంగా కట్టిన ఇళ్లను ఇవ్వకుండా జగనన్న కాలనీల పేరుతో ముంపు ప్రాంతాల్లో స్థలాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. మరో రెండు పర్యాయాలు కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగాలని రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, నన్నేసాహెబ్, జమీర్, ఖలీల్, జాఫర్ మొహిదీన్, రబ్బాని, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## పాడి గేదె మృతికి పరిహారం
## - రైతుకు ఆర్థిక ఊరటనిచ్చిన సెస్ సంస్థ

- విద్యుత్ ప్రమాదం నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి

- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్

- రైతుకు నష్టపరిహారం కింద రూ.40 వేలు చెక్కు అందజేత



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం,కోరెం గ్రామానికి చెందిన రైతు రోమాల అంజయ్యకు విద్యుత్ శాఖ నష్టపరిహారం అందజేసింది.గత నెల రోజుల క్రితం ట్రాన్స్ఫార్మర్ దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆయనకు చెందిన పాడి బర్రె మృతి చెందింది. పంచనామా రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ శాఖ బైలా ప్రకారం రూ.40,000 విలువగల చెక్కును సోమవారం సదరు రైతు అంజయ్య కు బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ మాట్లాడుతూ, "రైతు సోదరులు జాగ్రత్తలు తీసుకోవాలి. ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల దగ్గర పశువులను కట్టేయకండి,నిర్లక్ష్యం ప్రాణనష్టం,ఆస్తినష్టం కలిగిస్తుంది" అని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు గడ్డం తిరుపతి రెడ్డి,డబ్బు వెంకట్ రెడ్డి,రైతు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 07 న రాజన్న ఆలయం మూసివేత

**-భక్తులు దర్శన సమయాలు గమనించాలి**

**- రాజన్నాలయ ఈఓ : ఎల్. రమాదేవి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) ఈనెల 07 (ఆదివారం) నాడు సంభవించనున్న చంద్రగ్రహణం కారణంగా, ఉదయం 11:25 గంటల వరకు మాత్రమే ఆలయ సేవలు నిర్వహించబడతాయని శ్రీ రాజన్న ఆలయ ఈఓ ఎల్. రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ప్రధాన ఆలయం సహా అనుబంధ ఆలయాలు తాత్కాలికంగా మూసివేయబడతాయి. చంద్రగ్రహణం అనంతరం, సెప్టెంబర్ 08 (సోమవారం) ప్రాతఃకాలం 3:45 గంటల నుండి సంప్రోక్షణ కార్యక్రమాలు జరుపబడుతాయి. ఆపై మంగళవాయిద్యాల మధ్య సుప్రభాతం, ప్రాతఃకాల పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం ఆలయం తిరిగి తెరుచుకుంటుంది. తరువాత అన్ని నిత్యపూజా కైంకర్యాలు యథావిధిగా జరుగుతాయని ఈఓ స్పష్టం చేశారు. భక్తులు ఈ మార్పులను గమనించి తమ దర్శన కార్యక్రమాలను తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని భక్తులకు ఈఓ రమాదేవి విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విదేశాల్లోనూ వెలుగొందిన తెలంగాణ ఆధ్యాత్మిక సాంప్రదాయం

**- ఇంగ్లాండ్‌లో వేములవాడ పట్టణవాసుల వినాయక నిమజ్జనం సందడి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) గణేశ్ నవరాత్రుల శోభ యూకేలోనూ ప్రతిధ్వనించింది. యునైటెడ్ కింగ్డమ్,సౌత్ ఆమ్టన్ నగరంలో తెలంగాణ రాష్ట్రం,రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి చెందిన సాయిని అనిల్,అజయ్ సోదరులు వృత్తి రీత్యా యూకేలో స్థిరపడ్డారు.గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా తమ నివాసంలో వినాయకుడిని ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించారు. చివరి రోజైన సోమవారం నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.యూకేలో చాలాకాలంగా స్థిరపడిన ఈ కుటుంబం ప్రతీ సంవత్సరం వినాయక నవరాత్రులను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా గణపతి నిమజ్జనాన్ని ఉత్సాహంగా నిర్వహించామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిని దేవయ్య కుటుంబసభ్యులు విజయ,సౌమ్య,శ్వేత,మన్మిత, ఆర్షద్,అశ్వత్,శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమం మంగళహారతులు, గణపతి బొప్పా మోరియా అనే నినాదాలతో వాతావరణం సందడిగా మారింది.

# దేవతలగుట్టపై ఘనంగా వినాయక నిమ్మజ్జనం



బడంగ్ పేట్(ప్రశ్న న్యూస్) వినాయక చవితి సందర్భంగా ప్రారంభమైన వినాయక నవరాత్రుల ప్రత్యేక పూజలు ఆరు రోజులు పూర్తి కావడంతో క్రమంగా నిమ్మజ్జనానికి తరలివెళ్ళున్నారు. ఈ నేపద్యంలో బాలాపూర్ మండల పరిధిలోని దేవతల గుట్టపై గల స్వయంభూ అంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన గణనాథుడు 5 వ రోజు ప్రత్యేక పూజల అనంతరం ఆదివారం నాడు దేవతలగుట్టపై ప్రకృతి సిద్దంగా ఏర్పడిన కొలనులో నిమ్మజ్జనం చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్త మందాడి శివారెడ్డి తెలిపారు. ఈ నిమ్మజ్జన కార్యక్రమంలో భారీగా పాల్గోన్న భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో నిమ్మజ్జనానికి బయలుదేరిన గణనాథుని వెంట భక్తి పారవశ్యంతో వినాయకుని కీర్థిస్తు భక్తి శ్రద్దలతో భజనలు చేస్తు ప్రకృతి సిద్దంగా ఏర్పడిన కొలనులో నిమ్మజ్జనం చేసారు. ఈ నిమ్మజ్జనం కార్యక్రమంలో పాల్గోన్న భక్తులందరికి శివారెడ్డి ధన్యవాధాలు తెలిపారు.

# గణపయ్యకు ఘణమైన పూజలు



సుల్తాన్ బజార్(ప్రశ్న న్యూస్) గణేష్ నవరాత్రుల్లో భాగంగా సుల్తాన్ బజార్ పరిధిలోని కృపారాబాగ్ లో వీనస్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కుర్మావతార విగ్నేశ్వరుని పూజలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. సోమవారం రోజు జరగి ప్రత్యేక పూజల్లో ఎస్.ఎం శర్మాజీ తన కుటుంబ సభ్యులతో కలిసి పూజాధికాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీనస్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు

# ప్రజల్లో ఐక్యతాభావాన్ని పెంచే పండగ వినాయక చవితి





బడంగ్ పేట్(ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రులలో భాగంగా శ్రీసాయిబాలాజీ హెూమ్స్ పేస్ 2 రోడ్ నంబర్ 1 లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వినాయక మండపంలో వినాయక నవరాత్రుల పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తున్నామని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు జరిగే వినాయక ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోంటున్నారని, పూజల అనంతరం మహ హారతి, తీర్థప్రసాధాల వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గణేష్ నవరాత్రుల వేడుకలు కులమతాలకు ఆతీతంగా ప్రజలందరు ఐక్యమత్యంగా జరుపుకునే పండగని, జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టానికి అధిపతిగా భావించే వినాయకుడిని ఆరాధిచడంతో జీవితంలో అవిగ్నాలు తొలగి సకల సంపదలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఈ పండగ మత విశ్వాసాన్ని ప్రతిభింభించడమే కాక ప్రజలలో ఐక్యతభావాన్ని పెంచుతుందని భక్తుల విశ్వసిస్తారు. మండప నిర్వాహణలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు పవన్ కుమార్, సాయికుమార్, ప్రవీన్ కుమార్ మనోహర్, మెహర్నాత్, ఉదయ్ కుమార్, రాజారామేశ్వర్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రశాంత్, రాంబాబు, రమేష్, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, శ్రీహరి, రాములు తదితరులు పాల్గోని వినాయక దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అనుక్షణం పూజా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

# మట్టి తరలింపుకు అవసరమైన అనుమతులు పొందాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లాలో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు.సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డ్ కిష్టాపూర్ గ్రామంలోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డెం గారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ లో గల వీకర్ సెక్షన్, అర్చన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వ్యవస్థ సీసీ రోడ్ల నిర్మాణం లేకపోవడంతో నిర్మాణ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడూరు సొసైటీ మాజీ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, స్థానిక నాయకులు తొంట యాదయ్య, వేముల నాగిరెడ్డి, అర్చన కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, టైలర్ రాజు, వేముల రంజిత్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పై అనుచిత వ్యాఖ్యలు - బీఆర్ఎస్ నేతపై కేసు నమోదు

**- బోయినిపల్లి ఎస్సై : రమాకాంత్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గంభీరావుపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పై సోమవారం బోయినిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, దుర్భాషలతోపాటు ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తతలు రేకెత్తించే విధంగా పోస్టులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయమై బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు కూస రవీందర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, బోయినిపల్లి ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ "సోషల్ మీడియాలో దూషణలు,రెచ్చగొట్టే పోస్టులు ఎవరు చేసినా ఉపేక్షించబోమని,చట్టం ప్రకారం చర్యలు తప్పవు," అని ఎస్సై స్పష్టం చేశారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన సురేష్ లాల్



తార్నాక (ప్రశ్న న్యూస్) లాలాపేట వినోబా నగర్ లోని కమిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద ఆర్టిఏ సభ్యుడు నేతికార్ సురేష్ లాల్ ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు శాలువాతో సత్కరిస్తారు. ఈ కార్యక్రమంలో నరేష్ రోషన్ విశాల్ విరాట్ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీకాళహస్తి వినాయక చవితి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీకాళహస్తి తరపున పట్టు వస్త్రములు సమర్పించబడమైనది .సదరు కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు బృందమ్మ గణపయ్యకు పట్టు వస్త్రాలు సమర్పించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరుపున కాణిపాకం వినాయక స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బొజ్జల మరియు ఆలయ ఈవో అధికారులు కాణిపాకం ఆలయ ఈవో మరియు అధికారులు అనంతరం పట్టువస్త్రాల సమర్పించి స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటం ప్రసాదాలు అందించిన ఆలయ అధికారులు. బాపిరెడ్డి దంపతులు డివై ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షకులు నాగభూషణం ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ వేద పండితులు అర్చకులు సిబ్బంది మరియు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం నాయకులు చెంచయ్య నాయుడు విజయ కుమార్ పాల్గొన్నారు.

# ‘పరం సుందరి’ ఆశలు ‘పెద్ది’పైనే



బాలీవుడ్ సుందరి జాన్వీ కపూర్‌కు మెగా హిట్ ను అందుకోవాలనే కోరిక తీరడం లేదు. ఎన్నో ఏళ్లుగా ట్రై చేస్తున్నా బాలీవుడ్ లో మాత్రం ఆ అదృష్టం దక్కడం లేదు. నటనకు స్కోప్ ఉన్న సినిమాల్ని ఎంచుకున్నా, అవి కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోతున్నాయి. జాన్వీ ఇంతవరకూ దాదాపు తొమ్మిది సినిమాలు చేస్తే.. ఎనిమిది పరాజయం పాలయ్యాయి. తొలి చిత్రం ధడక్ తప్ప మరే సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేకపోయింది. తాజాగా మరో ఫ్లాఫ్ ముద్దుగుమ్మ ఖాతాలో పడటంతో ఫ్యాన్స్ కూడా డిజప్పాయింట్ అవుతున్నారు.జాన్వీ లేటెస్ట్‌గా తుషార్ జలోటా డైరెక్షన్‌లో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ‘పరం సుందరి’ అనే మూవీలో నటించింది. ఈ సినిమా కచ్చితంగా అమ్మడికి బ్రేక్ ఇస్తుందని అంతా భావించారు. కానీ ఊహించని విధంగా ఇది కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. కథలో ఎలాంటి ఫ్రెష్‌నెస్ లేకపోవడం, ఊహించిన ట్విస్టులు, బలహీనమైన కామెడీ సినిమాను మరింత డల్ చేశాయి. జాన్వీ మలయాళీ భామగా చాలా బాగా చేసినా, కథలో కొత్తదనం లేకపోవడంతో ఇది కూడా ముద్దుగుమ్మను ఆదుకోలేకపోయింది. జాన్వీ కష్టాలు చూస్తున్న వారంతా ఇప్పుడు కొత్త సలహా ఇస్తున్నారు. బాలీవుడ్‌లో ఇప్పట్లో హిట్ కొట్టడం కష్టమేనని, దానికంటే రూట్ మార్చితే బెటర్ అని అంటున్నారు. బీ టౌన్‌లో స్ట్రగుల్ చేయడం కంటే, తెలుగు సినిమాల్లో ఫోకస్ చేయాలని చెబుతున్నారు.

తెలుగులో ఇప్పటికే ‘దేవర’ తో తన సత్తా చూపించింది. ప్రెజెంట్ గ్లోబర్ స్టార్ రామ్ చరణ్ తో ‘పెద్ది’లో నటిస్తోంది. ఇప్పటికే బ్యూటీ లుక్ రివీల్ కాగా అంచనాలు పెరిగిపోయాయి. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ లో జాన్వీ నటిస్తోంది. దీంతో టాలీవుడ్‌లో జూనియర్ అతిలోక సుందరికి మంచి ఫ్యూచర్ ఉండొచ్చని అంటున్నారు.

## పెళ్లి కబురు చెప్పిన నారా రోహిత్

టాలీవుడ్లో కాస్త వయసు ఎక్కువైనా ఇంకా పెళ్లి చేసుకోకుండా ఉన్న కథానాయకుల్లో నారా రోహిత్ ఒకడు. ఐతే కొన్ని నెలల ముందే పెళ్లి దిశగా అతను అడుగులు వేశాడు. తనతో ప్రతినిధి-2 సినిమాలో కలిసి నటించిన సిరి లెల్లా అలియాస్ శిరీషతో అతను గత ఏడాది నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే. కానీ పెళ్లి గురించి మాత్రం ఏ సమాచారం లేదు. తన కొత్త చిత్రం సుందరకాండ ప్రమోషన్లలో భాగంగా గుంటూరు పర్యటనకు వెళ్లిన అతను.. తన వివాహం గురించి అప్‌డేట్ ఇచ్చాడు.తన పెళ్లి ఈ ఏడాదే ఉంటుందని రోహిత్ వెల్లడించాడు. అక్టోబరు లేదా నవంబరులో తాను శిరీషను పెళ్లాడతానన్నాడు. శిరీష ప్రతినిధి-2 తర్వాత వేరే సినిమాలు ఎందులోనూ నటించలేదు. సుందరకాండలో ఆమె చిన్న క్యామియో చేసింది. ప్రతినిధి-2 కోసం పని చేస్తున్న సమయంలోనే వీరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఆ సినిమా విడుదల తర్వాత కొంత కాలానికే వీరి నిశ్చితార్థం జరిగింది. కొన్నేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్న రోహిత్.. గత ఏడాదే రీఎంట్రీ ఇచ్చాడు. ప్రతినిధి-2, భైరవం చిత్రాలు అతణ్ని నిరాశకు గురి చేసినప్పటికీ.. సుందరకాండ ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ఇందులో కామెడీకి ప్రేక్షకులు బాగానే కనెక్ట్ అవుతున్నారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో వీకెండ్లో కుటుంబ ప్రేక్షకుల నుంచి ఈ సినిమాకు మంచి స్పందనే వచ్చింది. ఐతే వారాంతం తర్వాత సినిమా నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. మలయాళ అనువాద చిత్రం కొత్త లోక దీన్ని డామినేట్ చేసే సంకేతాలు కనిపిస్తున్నాయి. సుందరకాండ తర్వాత రోహిత్ కొత్త చిత్రం ఏదీ ఇంకా ఖరారవ్వలేదు. పెళ్లి తర్వాతే అతను కొత్త చిత్రాన్ని మొదలుపెట్టేలా ఉన్నాడు.



## సైలెంటుగా సినిమా చుట్టేస్తున్న వర్మ



‘శివ’తో మొదలుపెట్టి రామ్ గోపాల్ వర్మ అనే దర్శకుడు కెరీర్లో తొలి రెండు దశాబ్దాల్లో ఎంత గొప్ప సినిమాలు తీశాడో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. తొలి సినిమా తర్వాత బాలీవుడ్లోకి అడుగు పెట్టి రంగీలా, సత్య, రాత్, కంపెనీ, సర్కార్ లాంటి చిత్రాలతో సంచలనం రేపాడు. కానీ అక్కడ కొన్ని ఫ్లాపుల తర్వాత టాలీవుడ్‌కు తిరిగొచ్చి నాసిరకం సినిమాలు తీసి తన అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేశాడు. ఒక దశలో బి-గ్రేడ్, పోర్న్ సినిమాలు.. పొలిటికల్ ప్రాపగండీ చిత్రాలు స్థాయికి పడిపోయిన వర్మను చూసి జాలిపడడం తప్ప ఏమీ చేయలేకపోయారు ఫ్యాన్స్. ఇలాంటి సినిమాలు తీస్తున్నారేంటి అని ఎవరైనా అడిగితే.. నచ్చితే చూడండి లేదంటే లేదు, నాపై అంచనాలు పెట్టుకోవడం మీ తప్పు అంటూ విడ్డూరమైన ప్రశ్నలు వేసి తన అభిమానులను పూర్తిగా దూరం చేసుకున్నాడు వర్మ. ఇక మళ్లీ వర్మ సినిమా కోసం థియేటర్లకు ఎవ్వరూ వెళ్లరనే ఫీలింగ్ కలిగించాయి చివరగా ఆయన చేసిన కొన్ని చిత్రాలు. ఐతే ఈ మధ్య వర్మకు జ్ఞానోదయం కలిగి.. తాను చేసిన తప్పులకు సారీ చెప్పి, ఇకపై మంచి సినిమాలే తీస్తానంటూ ఒక నోట్ రిలీజ్ చేయడం గుర్తుండే ఉంటుంది. ఆ సమయంలోనే ఆయన ‘సిండికేట్’ అనే భారీ చిత్రాన్ని అనౌన్స్ చేశాడు. కానీ తర్వాత ఆ సినిమా గురించి ఏ అప్‌డేట్ లేదు. ఐతే ఆ చిత్రాన్ని మొదలుపెట్టడానికి ముందే వర్మ సైలెంటుగా ఓ సినిమాను చుట్టేస్తున్నాడు. ఒకప్పుడు తాను అనేక ప్రయోగాలు చేసిన హార్రర్ జానర్లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.

## మదరాసికి అప్ కమింగ్.. ఇప్పుడు మోస్ట్ వాంటెడ్

సప్తసాగరాలు దాటి సైడ్ ఏ, బిలు కమర్షియల్ గా తెలుగులో పెద్దగా ఆడకపోయినా హీరోయిన్ రుక్మిణి వసంత్ కు ఇక్కడ మంచి ఫాలోయింగ్ వచ్చింది. కాకపోతే తర్వాత చేసిన సినిమాలన్నీ టపా కట్టేయడంతో రేస్ లో కొంచెం వెనుకబడింది. ఒకటి రెండు కొంచెం బాగానే ఆడినా అవి హీరోల ఖాతాలోకి వెళ్లిపోవడంతో సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సెప్టెంబర్ 5 విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రుక్మిణి వసంత్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కళ్ళు తిప్పుకునే కాస్ట్యూమ్ తో ప్రత్యేకంగా రావడం అభిమానులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ మదరాసి చేసే సమయానికి రుక్మిణి వసంత అప్ కమింగ్ హీరోయిన్ అని, కానీ ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ %-% ప్రశాంత్ నీల్ మూవీ, యష్ టాక్సిక్, రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 ఇలా అన్నింటిలో తనే ఉంటూ మోస్ట్ వాంటెడ్ అయిపోయిందని కితాబిచ్చారు. ఆయన అన్నది నిజమే. ఫ్లాపులే ఎక్కువగా ఉన్నప్పటికీ అవకాశాలను రాబట్టుకోవడంలో రుక్మిణి వసంత్ వెనుకబడలేదు. ముఖ్యంగా తారక్ సరసన డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్) చాలా పెద్ద బంపరాఫర్ అని చెప్పాలి. శాండల్ వుడ్ నుంచి వచ్చి క్రేజీ ఆఫర్ దక్కించుకోవడం మాటలు కాదు.



కాకపోతే ఇప్పుడు సక్సెస్ తనకు చాలా కీలకం. మదరాసి అసలే మన దగ్గర తక్కువ బజ్ తో విడుదలవుతోంది. దర్శకుడు మురుగదాస్ సక్సెస్ లో లేకపోవడం ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపించేలా ఉంది. అమరన్ బ్లాక్ బస్టర్ తర్వాత శివ కార్తికేయన్ చేసిన సినిమా కావడంతో ఆడియన్స్ లో ఆసక్తి లేకపోలేదు. మరి రుక్మిణి వసంత్ కు ఇందులో మొక్కుబడి హీరోయిన్ క్యారెక్టర్ దక్కిందా లేక నటనకు స్కోప్ ఉందానేది వేచి చూడాలి. మామూలుగా మురుగదాస్ సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ రుక్మిణి వసంత్ కు అంత స్కోప్ దక్కి ఉంటే మంచిదే. శుక్రవారం తేలుతుందిగా. చూద్దాం.

## ఆ మాట క్రిష్ చెప్పడం సంతోషాన్నిచ్చింది



క్వీన్ అనుష్క శెట్టి యాక్షన్ డ్రామా ‘ఘాటీ’. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నటుడు విక్రమ్ ప్రభు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ “డైరెక్టర్ క్రిష్‌ని చూసి నేను ఈ సినిమాకు ఓకే చెప్పా. ఆయన నన్ను కలిసి కథ చెప్పినప్పుడు చాలా ఆసక్తిగా అనిపించింది. నా గత సినిమాల్లోని చాలా సీన్స్ గురించి చెబుతూ.. ‘నిన్ను దృష్టిలో పెట్టుకునే ‘దేశిరాజు’ క్యారెక్టర్ రాశాను’అని చెప్పారు. ఆ మాట నాకెంతో సంతోషాన్నిచ్చింది. స్క్రిప్ట్ చాలా ఫ్రెష్‌గా అనిపించింది. ‘ఘాటీ’ వరల్డ్ ప్రతి ఒక్కరికి నచ్చేలా ఉంటుంది. ఇందులో నా ఫేవరెట్ యాక్టర్ అనుష్క ఉండడం నాకు హ్యాపీగా అనిపించింది. అనుష్క తన కళ్లతోనే అన్ని హావభావాలూ పలికించగలరు. క్రిష్ డైరెక్షన్‌లో పని చేయడం గొప్ప అనుభవాన్నిచ్చింది. సినిమాలోని ప్రతి సీన్ కూడా ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా తీశారు. అనుష్కతో పాటు మిగతా నటీనటులంతా స్క్రిప్ట్‌లో ఉన్నది ఉన్నట్లు చేశారు. మిగతా సినిమాల్లో కంటే ఇందులో ఫైట్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. ఇందులో నా పాత్ర దేశిరాజు మాట్లాడే భాష ఛాలెంజింగ్‌గా అనిపించింది”అని అన్నారు.

## టాలీవుడ్ గురించి శివకార్తికేయన్ స్టేట్మెంట్



ఎప్పటి నుంచో శివకార్తికేయన్ సినిమాలు తమిళం నుంచి తెలుగులోకి డబ్బింగ్ అవుతున్నా ప్రేక్షకుల్లో గుర్తింపు, మార్కెట్ లో డిమాండ్ మొదలయ్యింది వరుణ్ డాక్టర్ తోనే. అక్కడి నుంచి క్రమంగా గ్రిప్ తెచ్చుకున్నాడు. కాలేజీ డాన్ నిర్మాతలకు లాభాలు ఇవ్వగా, మహావీరుడు పెట్టుబడిని రికవర్ చేసింది. ఇక అమరన్ ఊహించిన దానికన్నా పెద్ద బ్లాక్ బస్టర్ సాధించి హక్కులు కొన్న బయ్యర్లకు లాభాలు కురిపించింది. అందుకే ఇక్కడి అభిమానుల మీద తనకు ప్రత్యేక గురి. శివ కార్తికేయన్ కొత్త సినిమా మదరాసి సెప్టెంబర్ 5 విడుదలవుతున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా చేశారు.ఈ సందర్భంగా శివ కార్తికేయన్ మాట్లాడుతూ ఇక్కడ కంటెంట్ బాగుంటే ఎంతైనా ఖర్చు పెడతారని, అందుకే తరచుగా టాలీవుడ్ లో వెయ్యి కోట్ల సినిమాలు వస్తుంటాయని అన్నాడు. అతను ఉద్దేశించింది నిర్మాత ఎన్వి ప్రసాద్ నే అయినా చెప్పాలనుకున్నది మాత్రం బాహుబలి, పుష్ప, కల్కి లాంటి వాటి గురించే. ఆ మధ్య దర్శకుడు మురగదాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తమిళ డైరెక్టర్లు ఎడ్యుకేట్ చేయడానికి సినిమాలు తీస్తారని, అందుకే వెయ్యి కోట్లు రావనే రీతిలో చెప్పడం సోషల్ మీడియాలో మిస్ ఫైరయ్యింది. ఇంత అనుభవమున్న వ్యక్తి ఇలా సిల్లీగా మాట్లాడతారా అంటూ నెటిజెన్లు ట్రోలింగ్ చేశారు. ఇప్పుడు ఆయన హీరోనే పూర్తి విరుద్ధమైన స్టేట్ మెంట్ ఇవ్వడం గమనార్హం. శివ కార్తికేయన్ ఏ కోణంలో అన్నా అందరూ ఒప్పుకునే వాస్తవమే ఇది. ఎందుకంటే షారుఖ్ ఖాన్ కు జవాన్ రూపంలో ఇండస్ట్రీ హిట్ ఇచ్చింది, రన్బీర్ సింగ్ కి యానిమల్ తో అదిరిపోయే బ్లాక్ బస్టర్ ఇచ్చింది, కెజిఎఫ్ లాంటి డబ్బింగ్ మూవీతో హిందీలోనూ రికార్డులు బద్దలు కొట్టింది, ఆర్ఆర్ఆర్ తో జపాన్ లో వంద రోజులు మన సినిమాలు ఆడేలా చేసింది అందరూ దక్షిణాది దర్శకులే. వీళ్ళందరూ వెయ్యి కోట్ల సినిమాలు తీసినవాళ్ళే. కూలీతో థౌజండ్ క్రోర్ కల తీరలేదని ఫీలవుతున్న తమిళ మూవీ లవర్స్ ఇప్పుడీ మదరాసి మాటలను ఎలా రిసీవ్ చేసుకుంటారో.

## ‘ది ప్యారడైజ్’ కోసం హాలీవుడ్ కొలాబరేషన్



నేచురల్ స్టార్ నాని గ్లోబల్ యాక్షనర్ ‘ది ప్యారడైజ్’లో ఇంతకుముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. ‘ది ప్యారడైజ్’ను గ్లోబల్ సిని మా విజన్‌తో చాలా గ్రాండ్ స్కేల్‌లో రూపొందిస్తున్నారు. లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే.. ది ప్యారడైస్ టీం హాలీవుడ్‌లోని కనెక్ట్ మోబ్ సీన్ ఎగ్జిక్యూటివ్ విపి ఆఫ్ క్రియేటివ్ కంటెంట్ అలెగ్జాండ్రా ఈ. విస్కోంటిని కలసి సినిమా కోసం కొలాబరేషన్ గురించి చర్చిస్తున్నారు. మొదటి నుంచే ఈ ప్రాజెక్ట్‌ని రీజనల్ సినిమా లాగా కాకుండా, పాన్-వరల్డ్ మూవీలా ట్రీట్ చేస్తున్నారు. ఇంటర్నేషనల్ వెర్షన్‌లను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి ఇండియాలో భారీ సంఖ్యలో పాలోవర్స్‌ని కలిగి ఉన్న ప్రఖ్యాత హాలీవుడ్ నటుడిని తీసుకురావడానికి టీం చర్చలు జరుపుతోంది. ఈ సినిమాతో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జూయాల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ది ప్యారడైస్ 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయా ళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది.

## ‘ఘాటి’లో అనుష్క విశ్వరూపం



అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ‘ఘాటి’. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకుడు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్ల మూడి నిర్మించారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఆదివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ క్రిష్ మాట్లాడుతూ, ‘కొన్ని కథలు చాలా సహజంగా, పచ్చిగా, పేలడానికి సిద్ధంగా ఉన్నట్లుగా ఉంటాయి. ‘ఘాటి’ అలాంటి కథ. తూర్పు కనుమలు, ఆ పర్వత శ్రేణులు అక్కడ ఉన్న ఒక తీవ్ర మైన భావోద్వేగాలు, చాలా గట్టి మనుషులు, గొప్ప మనస్తత్వాలు ఇవన్నీ కలగలిపి ఒక మంచి కథ చెప్పడానికి ఆస్కారం దొరికింది. చింతకింద శ్రీనివాసరావు గొప్ప రచయిత. మొదటిగా ఆయన నాకు ఈ ప్రపంచం గురించి చెప్పారు. చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. అనుష్క విశ్వరూపాన్ని ఈ సినిమాలో చూపించ బోతున్నాం. సెన్సార్‌కి ఇచ్చేముందు కాపీ చూసుకుని అనుష్కకి ఫోన్ చేశాను. తను ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఇది ఒక ఫైనెస్ట్ పెర్ఫార్మెన్స్ అని చెప్పాను. అదే మాట ఆడియన్స్ కచ్చితంగా చెప్తారు. ఈ కథ రాస్తున్నప్పుడే శీలావతి పాత్ర అనుష్క చేయాలని నేను, మా ప్రొడ్యూసర్లు డిసైడ్ అయ్యాం. కనీ, వినని పాత్రలు ఇందులో చూస్తారు. ఈ సినిమాలో ఒక అందమైన సోల్ ఉంది. ఆడియన్స్ ఆ సోల్‌ని మనసులో నింపుకుని వెళ్తారు’ అని అన్నారు. ‘అనుష్క స్వీటీ అని మనందరికీ తెలుసు. కానీ ఈ సినిమాలో చాలా ఘాటుగా ఉండబోతుంది. అన్ని రియల్ లొకేషన్స్‌లో చేసిన సినిమా ఇది. ఇందులో నేను పోలీస్ క్యారెక్టర్ చేస్తున్నాను. నా క్యారెక్టర్ మంచి చేస్తుందా? చెడు చేస్తుందా? లేక రెండూ చేస్తుందా అనేది సినిమాలోనే చూడాలి. ఈ సినిమా రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను’ అని జగపతిబాబు చెప్పారు. హీరో విక్రమ్ ప్రభు మాట్లాడుతూ,’దేశి రాజు క్యారెక్టర్‌లో నన్ను ఊహించుకొని రాయడం చాలా ఆనందాన్నిచ్చింది. అనుష్కకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆమెతో పాటు జగపతిబాబు, చైతన్య రావుతో కలిసి నటించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది’ అని తెలిపారు. చైతన్య రావు మాట్లాడుతూ,’ అనుష్క చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్‌తో వస్తున్నారు. ఈ సినిమా టీజర్ చూసినప్పుడు నా క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్నిచ్చింది’ అని అన్నారు.

# మా వంతు గా ఉడత భక్తిగా 100 మందికి సాయం అందించాం



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ వాడి గ్రామంలో వరద బాధితులకు నిత్యాఅవసరాల సరుకులు పంపిణీ చేసిన ధర్పల్లి సిఐ బిక్షపతి, ధర్పల్లి ఎస్సై కళ్యాణి ముత్యాల చెరువు తెగి వరదలతో ఉన్నది కోల్పోయిన వాడి గ్రామంలో వరద బాధితులకు సుమారు వంద మందికి నిత్యవసర సరుకులను ధర్పల్లి సీఐ బిక్షపతి ధర్పల్లి ఎస్సై కళ్యాణి పంపిణీ చేశారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గణేష్ మండపాల ఆర్గనైజర్లు శాంతి కమిటీ సభ్యుల తో పీస్ కమిటీ మీటింగ్ ధర్పల్లిలో పాత గురుడి కాపు సంఘం ఫంక్షన్ హాల్ నందు ధర్పల్లి గణేష్ మండపాల ఆర్గనైజర్లు,శాంతి కమిటీ సభ్యులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి మీటింగ్ నందు గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మిలాద్ ఉల్ నబీ పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ఒక్కరోజు లోనే జరుపుకోవాలని సూచించారు,నిమజ్జనం సమయంలో ఎలాంటి డీజే లు పెట్టరాదు పెట్టినచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ధర్పల్లి సిఐ, ఎస్ఐ తెలిపారు.

# సీఎం పర్యటన జయప్రదం చేయండి

**కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేకే శ్రీను, పూనెం శ్రీను పిలుపునిచ్చారు. ఈ నెల 3న భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్లలో నిర్వహించే సీఎం బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతు చుంచుపల్లి మండలం ధన్ బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప, 3ఇంక్లైన్ , ప్రశాంతి నగర్, చుంచుపల్లి తండా తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం చండుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఇంద్ర మహిళ గృహప్రవేశం కార్యక్రమం అనంతరం దామరచర్ల లోని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు ఈ సభకు ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను తీసుకువెళ్లేలా నాయకులు కృషి చేయాలన్నారు.

# రైతులపై కపట ప్రేమను మానుకోండి

- కాంగ్రెస్ నేతల ధ్వజం
- యూరియా కొరత మోదీ వైఫల్యమే
- సంగ స్వామి - కనికరపు రాకేష్



వేములవాడ (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నేతలు సోమవారం తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతుల పేరుతో రాజకీయ పబ్బం గడపాలనే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగ స్వామి,వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ, "రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు. మీ హయాంలో రైతులు సంకెళ్లు వేసుకుని లైన్లలో నిలబడి ప్రాణాలు కోల్పోయారు. ఆ మరణాలను పట్టించుకున్నారా?" అని ప్రశ్నించారు.రైతుల పక్షపాతిగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని గుర్తుచేశారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.బీజేపీపై మాట్లాడే ధైర్యం లేకపోవడంతో కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.యూరియా కొరతకు మోడీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చెప్పినా కళ్లు మూసుకున్నారా? అని ప్రశ్నించారు.మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో 18 నెలల్లోనే వేములవాడ అభివృద్ధి బాటలో నడుస్తోందని అన్నారు.మర్రిపల్లి,కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చంపేట చెరువు పనులు వేగవంతంగా జరుగుతుంటే మింగలేకనే బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలకు దిగిందని మండిపడ్డారు.బర్రెలు, గొర్రెలు, కాళేశ్వరం, లిక్కర్, కార్ రేస్... కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నవారు రైతు ప్రేమపై మాట్లాడటమే అవమానం అన్నారు."వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ రాజకీయ పటంలో కనుమరుగవడం ఖాయం. వచ్చే పదేళ్లు రేవంత్ రెడ్డి సీఎం" అని ఆశాభావం వ్యక్తం చేశారు."రైతులను రెచ్చగొట్టే కుట్రలు ఇప్పటికైనా ఆపండి" అని హెచ్చరించారు.ఈ సమావేశంలో రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ మానుపాటి పర్శరాములు, మాజీ ఉపసర్పంచ్ అక్కేనపల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పోరాటం స్ఫూర్తిదాయకం

**- బహుజన సేన నాయకులు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో జరిగిన మహా గర్జన సన్నాహక సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కోసం ఆయన చేస్తున్న కృషి అణగారిన వర్గాల కోసం చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు." గత 30 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం దేశంలో అందరికీ సమాన హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించింది.రాబోయే తరాలకు ఆయన మార్గదర్శి" అని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సాగర్, నేదూరి రాజు, లక్కె దినాకర్, నేదురి శ్రీకాంత్, అలువాల రాము, ఆరెల్లి రాజు, మల్లారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి గ్రామానికి రూ,, 2 కోట్ల 40 నిధులు మంజూరు

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)సుల్తాన్ పల్లి గ్రామానికి రెండు కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో దండు ఇస్త్రారి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్త్రారి అన్నారు. ఈ సందర్భంగా తంద్రి ఇస్త్రారు మాట్లాడుతూ కాచారం నుండి సుల్తాన్ పల్లి వరకు రెండు కోట్ల రూపాయల తో బీటీ రోడ్డు ( డాంబర్ రోడ్డు ) అదేవిధంగా సిసి రోడ్డు నిర్మాణానికి 25 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 5 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఐదు లక్షలు, రెండు కోట్ల 40 లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. నిధుల కేటాయింపుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ ముదిరాజ్ కి పేరుపేరునా గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# రైతుల ఆదాయాభివృద్ధికి ఆయిల్ పామ్ పంట సాగు ఉత్తమ మార్గం

- మండల ఉద్యాన శాఖ అధికారి : లోకేష్
- వెంకట్రారావుపల్లిలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, వెంకటరావుపల్లి గ్రామంలో సోమవారం ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యం,లాభాలు,సాగు విధానంపై సమగ్ర సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల ఉద్యాన శాఖ అధికారి లోకేష్ మాట్లాడుతూ, "ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చు. ఈ పంట భవిష్యత్‌లో రైతుల ఆదాయ అవృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తుంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం ఇచ్చే పంట ఇది" అని వివరించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ రైతులకు మార్గదర్శక సూచనలు అందించారు. ఈ సదస్సులో గ్రామానికి చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వివరాలు తెలుసుకున్నారు.

# పర్యావరణ గణపతికి ఘనంగా నిమజ్జనం

- ఆధ్యాత్మిక భావం పెంపొందేలా గణపయ్య ర్యాలీలో విద్యార్థులు
- శ్రీ శారదా విద్యా మందిర్, విద్యార్థుల భక్తి తత్పరత
- భక్తి భావం సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- పాఠశాల కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి



రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్)పురపాలక పరిధిలో శ్రీ శారద విద్యా మందిర్ విద్యార్థులు పర్యావరణ గణపయ్యకు ర్యాలీతో ఘనంగా నిమజ్జన కార్యక్రమంలో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో సోమవారంవినాయక చవితి సందర్భంగా శ్రీ శారదా విద్యా మందిర్ పాఠశాల శంషాబాద్ యందు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని ప్రతిష్ఠించి గత ఐదు రోజులుగా ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ ఐదు రోజులపాటు విద్యార్థులు ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తి ప్లాస్టిక్ రహితంగా పర్యావరణహితంగా ప్రత్యేక శ్రద్ధ వహించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతినిత్యం భక్తి పాటలతో లయబద్ధంగా వినాయక మంటపంలో ప్రతిష్ఠించిన వినాయకునికి భజనలు చేస్తూ ఆధ్యాత్మిక భావనలో పరవషులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు ఆచార వ్యవహారములు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక భావనలతో, క్రమశిక్షణ అలవర్చుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు.వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మికతకే కాక ఆనాటి స్వాతంత్ర పోరాటంలో బాలగంగాధర తిలక్ మహాశయుని ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను దేశభక్తి ని పెంపొందింపజేయుటకు కూడా ఉపయోగపడినవని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాన్ని పూర్తి సాంప్రదాయ పద్ధతులతో విద్యార్థులందరూ పల్లకిలో మోసుకుంటూ నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఆధ్యాత్మిక, సాంప్రదాయ భజన గీతాలతో, కోలాటాలతో, లెజిమ్స్ ప్రదర్శన లతో నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో విద్యార్థులు మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణం పరిరక్షిద్దాం,ప్లాస్టిక్ వాడకం ఆపేద్దాం- ఆరోగ్యంగా జీవిద్దాం జలమే మన జీవనంజల కాలుష్యాన్ని నివారిద్దాంఅంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ నిమజ్జనానికి కదిలారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయినులు, పేరెంట్స్ చే నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాతిమా, మనీషా, అపర్ణ, సువర్ణ, రెబెకా,ఆసియా, రాణి, అఖిల, అప్సర, దౌలత్,రమాదేవి, దివ్య, శ్రీనివాస్, బాలరాజ్, స్వాతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నాలయాభివృద్ధి, పట్టణ పురోగతికి యూత్ కాంగ్రెస్ అంకితభావం

- ఆధ్యాత్మిక కేంద్రమైన వేములవాడ క్షేత్రానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- అలయాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకం
- కాంగ్రెస్ యువజన నాయకులు
- రాజన్నాలయ నూతన ఈఓ ను మర్యాదపూర్వకంగాద కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి నూతన ఈఓ గా బాధ్యతలు స్వీకరించిన రమాదేవిని యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధి,భక్తుల సౌకర్యాల పెంపు,యువత భాగస్వామ్యంపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, "వేములవాడ ఆలయం తెలంగాణ ఆధ్యాత్మిక గర్వకారణం. ఇక్కడి పర్యాటక అభివృద్ధి పట్టణ అభివృద్ధికి మూలస్తంభం.ఈ దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మేము సంపూర్ణ సహకారం అందిస్తాం" అని హామీ ఇచ్చారు.ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని వారు ఈఓ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కౌడగాని వెంకటేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,జిల్లా జనరల్ సెక్రటరీలు నాగ మురళి,లౌడ్య శేఖర్,వేములవాడ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, టౌన్ అధ్యక్షులు చిట్ల శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, అర్బన్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి, కో-ఆర్డినేటర్లు కాసర్ల భాస్కర్,సామల రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మహాగర్జన ను విజయవంతం చేయాలని మందకృష్ణ పిలుపు

- పెన్షన్ హామీలపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ
- 20 నెలలైనా హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- పద్మశ్రీ అవార్డు గ్రహీత : మందకృష్ణ మాదిగ
- వేములవాడలో మహా గర్జన సన్నాహక సదస్సు
- ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరు

వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో మహా గర్జన సన్నాహక సదస్సు సోమవారం ఘనంగా జరిగింది. వికలాంగుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.

**- పెన్షన్ హామీలు అమలు చేయాలి**

ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు, డయాలసిస్ రోగులకు రూ.4,000, కండరాల క్షీణత రోగులకు రూ.15,000 పెన్షన్ ఇవ్వాలని గతంలోనే కోరాం" అని గుర్తుచేశారు.శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా మాట నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం 40 లక్షల పెన్షన్ దారులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

**- కేసీఆర్‌పై విమర్శలు**

"హామీ ఇవ్వని కాంగ్రెస్‌ను నిలదీయాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ మౌనంగా ఉండడం ఆశ్చర్యకరం. ఫామ్ హౌస్‌లో ఉంటూ ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్నారు" అని మండిపడ్డారు.

**- హైదరాబాద్ మహా గర్జనకు పిలుపు**

హైదరాబాద్‌లో జరగనున్న మహా గర్జన సభలో వేములవాడ నియోజకవర్గం నుంచి పెన్షన్ దారులు భారీగా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

**- ప్రముఖుల హాజరు**



ఈ సదస్సులో పుట్ట రవి మాదిగ,ఖానాపురం లక్ష్మణ్ మాదిగ,గుండ తామస్ మాదిగ,ఆవునూరి ప్రభాకర్ మాదిగ,ఎనుగందుల బిక్షపతి మాదిగ,జింక శ్రీధర్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ, సాహిత్య,దేవరాములు, దెయ్యాల నారాయణ మాదిగతో పాటు వికలాంగులు, వృద్ధులు, బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం

# ప్రజల్లో ఆగ్రహం

- సిస్టమ్ వైఫల్యంపై ప్రశ్నలు
- ఫుట్ పాత్ కబ్జాలు తొలగించడం మీ డ్యూటీ కాదా.?
- చలాన్లకు మాత్రమే పతిమితమైన ట్రాఫిక్ పోలీసులు
- రోడ్డు మధ్యలోకి వచ్చి స్పీడ్ గా వస్తున్న వాహనాలను ఆపడమే వారి డ్యూటీ నా?
- వాహనాదారుల తాళాలను దౌర్జన్యంగా లాక్కుంటున్న సిబ్బంది
- బైకుల శబ్దంతో యువత కేరింతలు
- ఓల్డ్ సిటీలో ట్రాఫిక్ కంట్రోల్ జీరో - ప్రజల ఆగ్రహం
- మామూళ్ల వ్యవహారం - విధులు విస్మరించిన పోలీసులుు
- పోలీస్ ఉన్నతాధికారులు, అనిశా అధికారుల మౌనం ఎందుకు.?
- గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలు - బాధ్యత ఎవరిది.?








**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజలు భద్రత కోసం నిబంధనలు పాటించాలని కోరుతున్న సమయంలో, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం నగర ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగించడమే కాకుండా, సిస్టమ్‌లో అవినీతి పై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఫుట్ పాత్, రోడ్ల కబ్జాలను తొలగించకుండా కేవలం ఫోటో లు తీయడమే డ్యూటీగా మార్చుకున్నారా అంటూ నగరవాసులు విమర్శిస్తున్నారు.

### తనిఖీలు నామమాత్రం - ఫోటో చాలన్లతో సరిపెట్టే పోలీసులు..

రోడ్లపై నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను ఆపి కఠిన చర్యలు తీసుకోవడం బదులు, పోలీసులు దొంగచాటుగా ఫోటోలు తీసి చాలన్లు విధించడానికే పరిమితం అవుతున్నారు. ఈ పద్ధతి వల్ల ట్రాఫిక్ నియంత్రణలో ఎటువంటి మెరుగుదల కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. పోలీసులు మన కళ్ల ముందు ఉన్నప్పుడు కూడా శబ్దం చేసే బైకులు వెళ్తున్నాయి. కానీ ఎవరూ అసలు పట్టించుకోవడం లేదు, అని ఆమీర్‌పేట్‌కు చెందిన ముజీబ్ అన్నారు. ఇష్ట రాజ్యాంగ సైలెన్సర్లను ఏర్పాటు చేసుకొని పోలీసుల ముందు నుంచి వెళుతుంటే పట్టించుకోవడం మానేసి ఫోటోలు తీసి సంతోషించడం ఏమిటని ఫుట్ పాత్ కబ్జాలపై కూడా ట్రాఫిక్ పోలీసులు అసలు పట్టించుకోవడమే మానేశారు.

### అధిక శబ్దం చేసే బైకులు - ప్రజల ఆరోగ్యానికి ముప్పు..

రహదారులపై, నగర వీధుల్లో అదనపు ఫిట్టింగ్స్ అమర్చిన బైకులు గట్టిగా శబ్దం చేస్తూ తిరుగుతున్నాయి. ఈ శబ్దాలు చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె సమస్యలతో బాధపడుతున్న వారికి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అయినా దీనిపైన ప్రత్యేక డ్రైవ్ పెట్టి ట్రాఫిక్ పోలీసులు అధిక శబ్దం చేసే సైలెన్సర్లను తొలగించడంలో పూర్తిగా విఫలం చెందారు. "నా పిల్లవాడు గట్టిగా శబ్దం వినగానే భయపడి ఏడుస్తాడు. ఇలాంటి బైకులు ఆపి ఎందుకు జరిమానా వేయడం లేదు.?" అని మాదాపూర్‌కు చెందిన ఒక తల్లి ఆవేదన వ్యక్తం చేశారు.

### ఓల్డ్ సిటీలో పరిస్థితి మరింత అధ్వాన్నం..

ఓల్డ్ సిటీ పరిధిలో అయితే ట్రాఫిక్ పోలీసుల ఉనికి కూడా కనిపించదని స్థానికులు ఆరోపిస్తున్నారు."ఓల్డ్ సిటీలో పోలీసు తనిఖీ అంటే జోక్ లాంటిది. వాళ్లు కళ్ళు మూసుకొని తిరుగుతారు," అని చార్మినార్ దగ్గర వ్యాపారం చేసే ఒక వ్యక్తి వ్యాఖ్యానించాడు. ఓల్డ్ సిటీ ప్రాంతాలలో పోలీసులు ట్రాఫిక్ పోలీసులు కేవలం పేరుకే మాత్రమే అని అక్కడ జరిగే ఒక సమస్యను కూడా వాళ్ళు పట్టించుకున్న పాపాన పోలేదని కొంతమంది వాహనాదార్లపై కొన్ని మతాలవారు దాడులు చేసిన పోలీసులు అటువైపు కన్నెత్తి చూడరని దానితో ఓల్డ్ సిటీలో కొంతమంది రౌడీయిజం తీవ్ర స్థాయికి చేరింది దీనికి ముఖ్య కారణం పోలీసులే అని స్థానికులు విమర్శిస్తున్నారు.

### మామూల్ వ్యవహారం - అవినీతిపై అనుమానాలు..

ట్రాఫిక్ పోలీసుల విధులపై
ప్రజల్లో అనుమానం స్పష్టంగా ఉంది. తనిఖీల పేరుతో రోడ్డు మధ్యలోకి వచ్చి స్పీడుగా వస్తున్న వాహనాలను ఒక్కసారిగా అడ్డం వచ్చి ఆపడం ఏమిటని ఒక్కొక్కసారి వాహనాలు అదుపుతప్పి పోలీసులకు తలిగిన, గుద్దిన ఇక వాహనా దారునికి ప్రత్యక్ష నరకం చూపిస్తారు. వాళ్లే నడిరోడ్డులోకి వచ్చి ఒక్కసారిగా వాహనాదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కొన్ని సమయంలో వాహనదారులు అనేక ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్నాయి. జీడిమెట్లలో ట్రాఫిక్ పోలీసుల అతి ఉత్సాహంతో ఓ ప్రయాణికుడు మరణించిన సంఘటన జరిగినా కూడా ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు ఇంకా మేల్కొనక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ వాహనాదారుల ప్రమాదాలకు మృతులకు కారణం అవుతున్నారు.

కొందరు పోలీసులు మామూల్ వ్యవహారంలో పడిపోయి విధులు విస్మరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మామూల్ ఇచ్చే వాళ్లకు ఫ్రీ పాస్, మిగతావాళ్లకు చాలన్. ఇది ఎటువంటి న్యాయం.?" అని ఒక ఐటీ ఉద్యోగి ఆవేదన వ్యక్తంచేశారు.

### పోలీసు ఉన్నతాధికారులు, అవినీతి నిరోధక శాఖ ఎక్కడ.?

ప్రజల ప్రశ్న ఒక్కటే –ఈ నిర్లక్ష్యంపై పోలీసు ఉన్నతాధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదు.? ఎవరైనా లంచం తీసుకుంటే చర్యలు తీసుకోవాలని ఉన్నవారు కూడా ఎందుకు మౌనం పాటిస్తున్నారు.?

## పోలీసు శాఖ స్పందన.?

కిందిస్థాయి అధికారులు, సిబ్బంది, హోంగార్డులు చేస్తున్న అనేక అవినీతి అక్రమాలపై పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో వాళ్లలో అవినీతి తీవ్రస్థాయికి పెరిగిపోతుంది ట్రాఫిక్ సమస్యపై కూడా ఉన్నత అధికారులు నామమాత్రంగా ఉన్నారు. దానితో రోడ్లు ఫుట్ పాత్ కబ్జా జరిగి ట్రాఫిక్ సమస్యకు ముఖ్య కారణం అవుతున్న ట్రాఫిక్ పోలీసులు మాత్రం నెలవారి మామూళ్లతో సర్దుకుపోతున్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షణ కఠినంగా చేయకుండా కార్యాలయాలకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## నగర ప్రజల డిమాండ్..

వాహనాల శబ్ద కాలుష్యం ఆపాలి. చెవులు పడగొడుతున్న పోకరిల వాహనాల సైలెన్సర్లను ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తొలగించాలి. ట్రాఫిక్ రూల్స్ అందరికీ ఒకేలా ఉండాలి. ఓల్డ్ సిటీలో ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ మరింత పెరగాలి. రోడ్ల, ఫుట్ పాత్ కబ్జాలపై ఉన్నత అధికారులు పర్యవేక్షణ ప్రతిరోజు జరగాలి. అవినీతి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి," అని గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న

# ఒక వ్యక్తి అరెస్ట్



**ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్)** ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వివరాల్లోకి వెళితే స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ కే షబ్బీర్ హుస్సేన్ హెడ్ కానిస్టేబుల్ ఉదయం 06.30 గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తూ, తిమ్మాపూర్ చౌరస్తా వద్దకు చేరుకునేసరికి అక్కడ పోలీస్ వాహనానికి ఎదురుగా ఒక ఇసుక లోడ్ చేసుకొని ట్రాక్టర్ రాగ దాని డ్రైవర్ అయిన ఆలకుంట శివని ఇసుక తరలించడానికి అనుమతి పత్రములు చూపమని అడగగా అతను ఎలాంటి అనుమతి పత్రాలు చూపించనందున పంచనామా నిర్వహించి, ట్రాక్టర్ డ్రైవర్ ని ఇసుక ట్రాక్టర్ తో సహా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై కె. రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్ ని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్కు తరలించారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే

# మన ప్రతిష్ట ఢిల్లీ స్థాయిలో పెరుగుతుంది

-చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

-రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలు పక్కన పెట్టాలన్న రేవంత్ రెడ్డి

-ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు.

హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్డీయే అభ్యర్థిని నిలబెట్టిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపిందని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చని, కానీ తెలుగు వ్యక్తికి అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు.

# బిజెపి హై డ్రామా .. బోర్డులో చట్టం,రోడ్డుపై చుట్టం

- కంటోన్మెంట్ ప్రజలకి శాపంగా మారిన నూతన మార్టిగేజ్ విధానం
- నామినేటెడ్ సభ్యురాలు అంగీకారం వల్ల చట్టంగా మారిన మార్టిగేజ్ విధానం,
లబో దిబో మంటున్న బోర్డు ప్రజలు,కొత్తిళ్లు కళ కళగానే మిగిలేనా.
("150 నుంచి 200గజాల గరీబోళ్ల లోల్లీ)
- ఎంపీ డుమ్మాతో బోర్డు పరిధిలో డెంజర్ బెల్స్ మోగుతున్నాయి
- బోర్డు సమావేశంలో మూడు ఓట్లు,బ్రిగేడియర్,సిఇవో, నామినేటెడ్ సభ్యులు.ఆ రోజు
- మీటింగ్లో ఎంపీ రాకపోవడం, సభ్యురాలు అంగీకారం,
- మార్టిగేజ్ విధానాన్ని సమర్థించడం,మెజారిటీ ఓటింగ్ తో ఆమోద ముద్ర
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో మార్టిగేజ్ విధానం పై వ్యతిరేకత రావడంతో,ఎంపి,
- సివిల్ మెంబర్ మార్టిగేజ్ సిస్టమ్ పైపునః పరిశీలించాలని కోరడం,
- చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు ఉంది బిజెపి వ్యవహారం
- ఇప్పుడు చెయ్యి దాటిపోయిన వ్యవహారానికి కాలమే సమాధానం చెప్పాలి





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ప్రస్తుతం నెలకొన్న అతిపెద్ద సమస్య నూతన మార్టిగేజ్ విధానం.
గత రెండు పర్యాయాలు క్రితం జరిగిన బోర్డు సమావేశంలో కొత్త మార్టిగేజ్ విధానాన్ని అజెండాలో పెట్టిన విషయం తెలిసిందే!ఆ మీటింగ్ లో ఆర్మీ చీఫ్ స్టేషన్ కంమోండర్, బ్రిగేడియర్,కంటోన్మెంట్ సిఇవో
స్థానిక ఎమ్మెల్యే,నామినేటెడ్ సభ్యురాలు పాల్గొన్నారు.
అయితే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో
భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్న బోర్డు.వాటిని
కొంతమంది సక్రమంగా నిర్మించకుండా
కంటోన్మెంట్ నియమ నిబంధనలు తుంగలో తొక్కి
అక్రమ నిర్మాణాలు ఎక్కువై
అవినీతికి కేరాఫ్ గా కార్యాలయం నిలిచిందని పలు సందర్భాల్లో నేతలు పేర్కొన్న విషయం విదితమే.ఈ మధ్య అక్రమ నిర్మాణాలు పై సాక్షాత్తూ స్థానిక ఎమ్మెల్యే ప్రివిలేజ్ మోషన్ మూ చేసిన తర్వాత బోర్డు అధికారుల్లో చలనం వచ్చింది.అసలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అవినీతి అక్రమాలకు తావులేకుండా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.ఈ
నేపథ్యంలో రక్షణ మంత్రిత్వ శాఖ అధికారుల సలహా సూచనలతో నూతన బిల్డింగ్ బైలాస్ చట్టం తెరమీదకు తీసుకువచ్చిన బోర్డు అధికారులు.అయితే అసలు
చిక్కు ముడి ఇక్కడే ఉంది.
బోర్డు ఇంజనీర్లు జోన్ వన్,
జోన్ టూ గా విభజించారు.
మొదటిది రహదారుల ఇరువైపులా ఉన్న స్థలాల్లో
హైరేజ్ బిల్డింగ్ లు,కాలనీల్లో
జోన్ టూ గా విభజించారు.
అయితే ఈ నూతన బిల్డింగ్ బైలాస్ చట్టంలో పొందుపరిచిన విషయం ఏమిటంటే..మార్టిగేజ్ విధానం అది 133 గజాల స్థలం నుంచి పది శాతం మార్టిగేజ్
(తనఖ,గిరివి) విధానాన్ని అమలు అవుతుందని అధికారులు మీటింగ్ లో పేర్కొన్నారు.ఆ సమయంలో
మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ బోర్డు సమావేశానికి రాకపోవడం,సివిల్ మెంబర్ కి కొత్త బిల్డింగ్ బైలాస్ చట్టం పై అవగాహన లేకపోవడం వల్ల మౌనం ప్రదర్శించారు.బోర్డులో ఎమ్మెల్యే కి ఓటు హక్కు లేకపోవడంతో ఆయన అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు? మిగిలిన రెండు ఓట్లు బ్రిగేడియర్ బోర్డు అధ్యక్షుడు,సిఇవో, నామినేటెడ్ సభ్యురాలు ముగ్గురు ఒకెతో నూతన మార్టిగేజ్ విధానం పురుడు పోసుకుంది.విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ప్రజలు చిన్న స్థలాలు కల్గిన మాకు కొత్త మార్టిగేజ్ సిస్టమ్ ద్వారా పది శతం, ఉదాహరణకు 133 గజాల్లో నిర్మాణం చేపడుతే కార్పేట్ ఏరియా సుమారు 500 ఎస్ఎఫ్టీ వస్తుందని అంచనా.ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో నామినేటెడ్ సభ్యురాలు, బిజెపి నేతలు ఎంపీ ఈటెల రాజేందర్ నిన్న సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ తో భేటీ అయ్యారు.మార్టిగేజ్ విషయం పై చర్చించారు.కానీ కంటోన్మెంట్లో కూడా మోర్టగేజ్ సిస్టం ద్వారా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. దీనివల్ల 150 – 200 గజాల స్థలంలో ఇల్లు కట్టుకునే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలు కోరుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేశారు.రక్షణ మంత్రిత్వ శాఖ కి చెందిన కంటోన్మెంట్ భూముల నష్టపరిహారం కింద 303 కోట్ల రూపాయలు జమయ్యాయి.వాటితో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడం బాగుంది కానీ భవిష్యత్తులో రోడ్లు,పైపులను పదేపదే పగలగొట్టకుండా పెద్ద పైపులు వేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.పైపులు వేసిన వెంటనే రోడ్లు కూడా తక్షణమే వేయాలని అధికారులకు సూచించిన ఈటెల.కొత్తగా వేసే పైప్ లైన్ లలో డ్రైనేజ్ నీరు కలవకుండా వర్షపు నీరు మాత్రమే పారే విధంగా చూసుకోవాలని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ డిప్యూటీ సీఈఓ పల్లవి విజయవంశీ, సివిల్ మెంబర్ భానుక నర్మదా, భాజపా సీనియర్ నేతలు శంకర్, భానుక మల్లికార్జున్, పిట్ల నాగేష్, బి.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్.. ఈ మధ్యనే బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బోర్డు నూతనంగా ప్రవేశపెట్టిన మార్టిగేజ్ విధానాన్ని తప్పు బట్టారు.పక్కనున్న జిహెచ్ఎంసి పరిధిలో 240 గజాలకు మార్టిగేజ్ విధానం ఉంటే,సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మాత్రం 133 గజాలకు ఉండడం దురదృష్టకరమని,ఇది అర్థరహితమైన విధానమని ఆయన అన్నారు.ప్రజలను ఇబ్బందులకు గురి చూసే ఈనిర్ణయాలు తీసుకుంటుంటే భాజపా,కాంగ్రెస్ ఎం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉంటారని వారికి చెందిన చిన్న పాటి స్థలాలు ఉండడం సహజం.కానీ ప్రస్తుతం తెరమీదకు తీసుకువచ్చిన నూతన మార్టిగేజ్ విధానం ప్రజల పాలిట శాపంగా మారుతోంది అన్నారు.అసలు బోర్డు సమావేశంలో ఈ అంశంపై రెండు జాతీయ పార్టీలకు చెందిన నాయకులు ఎందుకు అడ్డు చెప్పలేదని ప్రశ్నించారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారు.సమయం వచ్చినప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి తెలుసుఅని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ గతంలో పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588